ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్
శనివారం 5 ఆగస్టు 2017 | 20



'కేజీబీవీ'లకు రూ.1.5 కోట్లు మంజూరు



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

- విద్యాలయాల్లో కంప్యూటర్లు, నీటిశుద్ధి యంత్రాల ఏర్పాటు
- విద్యార్థినులకు ఓటు హక్కుపై అవగాహన ఉండాలి
- ఉత్తీర్ణతపై కఠినంగా వ్యవహరిస్తాం..
- ధారూరు కస్తూర్బా ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ దివ్య

7



పక్కా ప్రణాళికతో.. అభివృద్ధి

- సమస్యలు తెలుసుకునేందుకే మీ ముందుకు..
- కేశవరం, లక్ష్మాపూర్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలి
- వచ్చే జూన్‌లోగా 374 చెరువుల్లో నీటిని నింపుతాం
- గ్రామసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

సమస్యలు తెలుసుకునేందుకే మీ ముందుకు వస్తున్నా.. ప్రణాళికాబద్ధంగా పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాం.. రాజకీయాలకతీతంగా గ్రామాలు అభివృద్ధి జరగాలి. విద్య, వైద్యం, వ్యవసాయం, సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడ్చల్ నియోజకవర్గంలో 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. జూన్‌నాటికి గోదావరి జలాలతో 374 చెరువులను నింపుతాం. ఊరి జనమంతా ఒకచోట సమావేశమయ్యేందుకు రూ.30లక్షలతో వేదిక మందిరాలను నిర్మిస్తాం. గ్రామాల్లో వారంలో ఒకరోజు విద్యుత్ దినోత్సవాన్ని నిర్వహించి కరెంటు సమస్యలను పరిష్కరించుకోవాలి. పల్లెల్లో శ్మశాన వాటికలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటి నిర్మాణం కోసం రూ.50లక్షల నిధులను కేటాయిస్తున్నాం. ఉపాధి కూలీల బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటా. కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని ఇరు గ్రామాలకు రూ.27కోట్ల నిధులను మంజూరు చేస్తున్నా. మీరంతా ఇంటికో ఆరు మొక్కలు నాటుతామని నాకు మాటివ్వాలి. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. - సీఎం కేసీఆర్

20

వైభవంగా..

వరలక్ష్మీ వ్రతాలు



జిల్లాలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మహిళలు వరలక్ష్మీ వ్రతాలు, సామూహిక కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

లోపలి పేజీల్లో

ఇక జిల్లాకు డీసీఈబీ

- 1 నుంచి 10 వరకు పరీక్షల నిర్వహణ డీసీఈబీదే..
- బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

7

టెట్ ఫలితాల విడుదల

- పేపర్-1 పరీక్షలో జిల్లా 51.98 శాతం ఉత్తీర్ణత
- పేపర్-2లో 18.28 శాతం
- ఊపిరి పీల్చుకున్న అభ్యర్థులు

20

టీఆర్ఎస్‌కు.. వీఆర్ఎస్ ఖాయం

- ప్రభుత్వాన్ని ఎంఐఎం పార్టీ నడిపిస్తోంది
- తెలంగాణ సాధన కేసీఆర్ కుటుంబం కోసమే
- సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది
- ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్



సమావేశంలో ప్రసంగిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

7

అంగన్‌వాడీల్లో.. రాఖీ పండుగ



- జిల్లాకు రూ.25 వేలు విడుదల చేసిన ప్రభుత్వం
- ఆడపిల్లలపై సోదరభావం పెంపొందించే ప్రయత్నం
- 7న బాలల హక్కుల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

సమాజంలో స్త్రీలకు రక్షణ కరువైంది. ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట మహిళలపై అత్యాచారం, వేధింపులు వంటి సంఘటనలు పరిపాటిగా మారాయి. దీనికి తోడు భ్రూణ హత్యలు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా సమాజంలో కొంతైనా మార్పు తెచ్చేందుకు జిల్లా శిశు సంక్షేమ శాఖ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాఖీ పౌర్ణమి రోజున అంగన్‌వాడీ కేంద్రాల్లో రాఖీ పండుగను నిర్వహించనున్నారు. ఇందుకు ప్రభుత్వం జిల్లాకు రూ.25 వేలు విడుదల చేసింది.

20

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

15లోగా ఎస్సీ సబ్సిడీ రుణాలకు

దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లాకు 1898 యూనిట్లు మంజూరు

● రూ. 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం

● అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

● వికారాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ హన్మంత్‌రావు



వికారాబాద్ అర్బన్ : ఈ ఆర్థిక సంవత్సరం (2017-18) సంబంధించి సబ్సిడీ రుణాలకు అర్హులైన ఎస్సీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. ఈ నెల 15వ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. వికారాబాద్ జిల్లాకు 1898 యూనిట్లు మంజూరయ్యాయి. ఈ యూనిట్ల ద్వారా 4515.50 లక్షలు సబ్సిడీ రూపంలో లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా రూ.11.90 లక్షలు ఇతర శాఖల సబ్సిడీగానూ, రూ.238.86 లక్షలు ఈఎంఎఫ్‌గా అందజేస్తాం. మిగతా రూ. 369.90 లక్షలు బ్యాంకు రుణంగా లబ్ధిదారులకు అందజేస్తాం. జిల్లాలో మొత్తం రూ. 5203.16 లక్షల ప్రణాళికలను ఇప్పటికే అమలు చేయడం జరిగింది. రుణాల కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు సంబంధిత తహసీల్దార్ కార్యాలయం నుంచి ధ్రువీకరించిన కులం, ఆదాయం ఆధార్ కార్డును (2016-2017) జతచేయాల్సి ఉంటుంది. ఇందులో ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్న నిరుద్యోగులకు, సాంకేతిక పరిజ్ఞానంతో అనుభవం కలిగిన వృత్తి నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులకు ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. ట్రాన్స్‌పోర్ట్/రవాణా సంబంధమైన యూనిట్లకు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు బ్యాడ్జి నెంబర్ తప్పనిసరిగా అవసరమవుతాయి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సబ్సిడీ రుణం పొందడానికి వారి వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌వోబీఎంఎంఎస్.సీజీజీ.జీఓవీ.ఐఎన్ నందు, ఫొటో, కులం, ఆదాయం, ఆధార్ వివరాలతో నమోదు చేసుకోవలెను. ఇందులో షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ, వ్యవసాయ, వ్యాపార ఆధారిత అభ్యర్థులు రూ.10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉంటుంది. వ్యవసాయ ఆధారిత రంగాలలో బోర్‌వెల్, సబ్‌మెర్సిబుల్ పంపుసెట్లు, పైపులైన్లు, చిన్ననీటి పారుదల పథకాలు, కరెంట్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్వయం ఉపాధి పథకాలకు షెడ్యూల్డ్ కులాలకు చెందిన మోచీ, సఫాయి కర్మచారీ, అట్రాసిటీ బాధితులు దరఖాస్తు చేసుకోవచ్చు. వ్యవసాయ సంబంధిత యూనిట్లకు దరఖాస్తుదారుల వయో పరిమితి 21 నుంచి 60 సంవత్సరాలు, స్వయం ఉపాధి పథకాలకు అభ్యర్థుల వయో పరిమితి 21 నుంచి 50 సంవత్సరాలు కలిగి ఉండాలి. అదే విధంగా అభ్యర్థి సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షలు, మునిసిపల్ పరిధిలో రూ.2 లక్షలు మించి ఉండకూడదు. 2016-17 సంవత్సరం మంజూరు పత్రం పొందిన వారు రెండు ఖాతాల వివరాలను ఆగస్టు 15వ తేదీలోగా వికారాబాద్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆ తరువాత వచ్చిన అభ్యర్థుల వివరాలు స్వీకరించబడవు. ఈ అవకాశం నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లాలోని 18 మండలాల్లో అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలలో మీ పరిధిలో ఉన్న మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి.

సమాజ సేవే లక్ష్యంగా..

● స్నేహం, సహాయం, చేయూతే స్నేహహస్తం ఫౌండేషన్ ధ్యేయం

● నాడు పూర్వ విద్యార్థులు- నేడు సమాజ సేవకులు

యూత్

ఆమనగల్లు : ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఆ యువకులు సమాజ సేవ చేయాలని సంకల్పించారు. ప్రతిభఉన్న తమలాంటి పేదింటి పిల్లల విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని నడుం బిగించారు. సామాజిక కార్యక్రమాలు చేపట్టడడానికి సంఘటితంగా ముందుకు కదిలారు.

రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1994-95 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాలలో విద్యా భ్యాసం పూర్తయిన తర్వాత ప్రతి ఏటా ఏదో ఒక చోట కలుసుకొని తమ ఉన్నతికి కారణమైన పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువులకు తమవంతు చేయూతనందించాలని భావించారు. పూర్వ విద్యార్థులంతా 8, జనవరి 2017లో సమావేశమై సేవా కార్యక్రమాలకు ఒక ఫౌండేషన్ స్థాపించుకోవాలని నిర్ణయించారు. అందుకు 'స్నేహహస్తం' పేరిట ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసుకున్నారు. స్నేహం, సహాయం, చేయూత ధ్యేయంగా ఎస్‌ఎచ్‌ఎఫ్ పేరుతో లోగోను రూపొందించారు. ఫౌండేషన్‌కు 20 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడిగా చలమందరాజు, అధ్యక్షుడిగా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా శ్రీను, జహంగీర్, ప్రధాన కార్యదర్శులుగా మహేశ్, యాదయ్య, కోశాధికారిగా ఆనంద్‌తో పాటు రమేశ్, జగదీశ్, శ్రీను, రాంపాల్, చంద్రశేఖర్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.



స్నేహహస్తం ఫౌండేషన్ సభ్యులు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మిత్రుడికి ఆర్థిక సాయం

ఇవీ సేవా కార్యక్రమాలు...

● నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇప్పించి వివిధ రంగాలలో ఉద్యోగ కల్పనకు చేయూతనిచ్చారు.

● చదువుకోవాలనే ఆకాంక్ష కలిగి ఉండి పేదరికంతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులకు విద్యాభ్యాసం కొనసాగించేలా చేయూతనందిస్తుంది. ఈ క్రమంలో ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన చుక్క రాములు గౌడ్ దంపతులు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో వారి పిల్లలు చందనశ్రీ, భానుశ్రీ, అభినవ్ అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న స్నేహహస్తం సభ్యులు వారిని ఆదుకునేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలో రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

● గత విద్యా సంవత్సరం సుమారు వంద మంది పేద విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, పెన్నులు అందజేశారు.

● ఈ ఏడాది జనవరిలో ఆమనగల్లు శివాలయం కాలనీకి చెందిన సుధాకర్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ నేపథ్యంలో చికిత్స నిమిత్తం వ్యక్తిగతంగా స్నేహహస్తం సభ్యులు డబ్బు పోగుచేసి రూ. 18,550 అందించారు.

● 2017 వార్షిక పరీక్షల్లో పదో తరగతిలో ఆమనగల్లు పట్టణంలోని బాలుర, బాలికల, బస్టాండ్ ఉన్నత పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన 8 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 8 వేల నగదు ప్రోత్సాహకాన్ని, షీల్డులను బహుకరించారు.

● హరితహారం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటేలా ఫౌండేషన్ సభ్యులు కృషి చేస్తున్నారు. ఈ ఏడాది వెయ్యి మొక్కలు నాటి సంరక్షించేందుకు కార్యాచరణ రూపొందించారు.

● ప్రజల్లో ధృడంగా నాటుకుపోయిన మూఢ విశ్వాసాలు రూపుమాపి వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించారు.

● పలు చోట్ల నిర్వహించిన రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న తోటి ప్రాణిని కాపాడడానికి సహయ పడుతున్నారు.


పేద విద్యార్థులకు చేయూత



పేద కుటుంబానికి చెందిన నేను చదువుకోడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డా. నాలాంటి పరిస్థితి మరెవ్వరికి రాకూడదని పూర్వ విద్యార్థులమంతా సమావేశమై స్నేహహస్తం ఫౌండేషన్ స్థాపించాము. పేద విద్యార్థులకు విద్యాపరంగా సహాయమందించి వారిని ప్రయోజకులను చేయడం ద్వారా ఆ కుటుంబం బాగు పడుతుందన్నది మా సంకల్పం.

-గజ్జె చలమందరాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు, స్నేహహస్తం ఫౌండేషన్

ప్రతిభ ఉన్న వారికి ప్రోత్సాహం



ప్రతిభ గల ఎంతోమంది విద్యార్థులు పేదరికంతో ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. వారిని గుర్తించి ఆర్థిక సహాయమందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి ఉన్నతికి బాటలు వేస్తున్నాం. పదో తరగతిలో ఉత్తమ గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులకు కూడా నగదు చేయూతనందిస్తున్నాం.

-టి.చంద్రశేఖర్

సమాజ సేవే ఆశయం



సమాజ సేవే లక్ష్యంగా ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. చేయూత కార్యక్రమాలకు ఫౌండేషన్ సభ్యులం, పూర్వ విద్యార్థులం ప్రతినెల కొంత డబ్బు పోగు చేసుకొని కార్యక్రమాలకు వినియోగిస్తున్నాం. ప్రజా చైతన్య కార్యక్రమాలలో కూడా మావంతు పాత్ర పోషిస్తున్నాం.

-పెరికేటి యాదయ్య, ప్రధాన కార్యదర్శి

కోర్కెలు తీర్చే ప్రసన్నాంజనేయుడు

కీసర: కొర్కెలు తీర్చే దేవుడిగా మేడ్చల్ జిల్లా కీసరలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం విరాజిల్లుతోంది. ప్రాచీన చరిత్రగల ఆలయం గతంలో పూర్తిగా శిథిలావస్థలో ఉండేది. కాగా గ్రామస్థుడు పన్నాల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయ అభివృద్ధికి గ్రామస్థులను చైతన్యపరిచారు. కాగా పన్నాల ప్రభాకర్‌రెడ్డి హఠాన్మరణంతో ఆలయ నిర్వహణ కష్టతరమైన సమయంలో గ్రామస్థులంతా ఏకమై ఆలయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో కమిటీ సభ్యులు 2009 సంవత్సరంలో ఆలయాన్ని రిజిస్ట్రేషన్ చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతోంది. ప్రతి శని, మంగళవారం ఆలయానికి భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేస్తుండడంతో దాతలు ప్రసాద వితరణకు నిధులు కేటాయిస్తున్నారు. పలువురు ఉదయాన్నే ఆలయ పరిశుభ్రతకు, ప్రసాద వితరణ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.



శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం (ఇన్‌సెట్‌లో) స్వామివారు

ఉద్యోగపర్వం

సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

● టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు సోమయ్య, మేడ్చల్ జిల్లా

ఘట్‌కేసర్: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, సర్వీసు రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. జోనల్ వ్యవస్థ రద్దు మంచిదే అయినప్పటికి ప్రధానోపాధ్యాయులను జిల్లా కేడర్‌గా గుర్తించాలి. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలి. బకాయి పడిన డీఏ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలి.



ఉపాధి హామీలో అవకతవకలు

సామాజిక తనిఖీలో బట్టబయలు

పెద్దేముల్ : ఉపాధి హామీ పథకంలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సామాజిక తనిఖీ ప్రజా వేదికలో అవకతవకలు బయటకు వస్తున్నాయి. పెద్దేముల్ మండలంలోని 23 గ్రామ పంచాయతీలతో పాటు ప్రస్తుతం కోట్‌పల్లి మండలంలో కలిసిన కోట్‌పల్లి, ఇందోల్ గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద గతేడాది ఫిబ్రవరి 2, 2016 నుంచి 2017 ఏప్రిల్ 30వరకు రూ. 12,31,46,034 పనులు జరిగాయి. అందుకు సంబంధించి కొన్ని రోజులుగా గ్రామ గ్రామాన సామాజిక తనిఖీ సిబ్బంది పనుల పరిశీలన జరిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. అందులో భాగంగా రిసోర్స్ పర్సన్స్ ఆయా గ్రామాల్లో విచారణ జరిపి సేకరించిన సమాచారాన్ని చదివి వినిపించారు. సమావేశం ఆలస్యంగా ప్రారంభం కావడంతో రాత్రివరకు కొనసాగింది. సమావేశంలో చాలాచోట్ల ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవకతవకలను బయటపెట్టారు. కొన్నిచోట్ల చేసిన కూలీ దినాలకంటే ఎక్కువగా వేసినట్లు చెప్పారు. కొన్ని గ్రామాల్లో పనులు చేయకపోయినా చేసినట్లు రికార్డులు చేశారని పేర్కొన్నారు. కొన్ని పనులు చేయకపోయినా చేసినట్లు రికార్డులు చేసి బిల్లులు చెల్లించారని, కొన్నింటికి పనులు చేయకపోయినా చేసినట్లుగా రికార్డులు రాసి ఎందుకో బిల్లులు నిలిపివేస్తున్నట్లు నమోదు చేశారని రిసోర్స్‌పర్సన్ వెల్లడించారు. పలు గ్రామాల్లో అసలు తమకు కొన్నింటికి సంబంధించిన రికార్డులు అందించలేదని రిసోర్స్ పర్సన్స్ సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఏ గ్రామంలో ఎంతమేర నిధులు దుర్వినియోగమయ్యాయనే వివరాలు మాత్రం వెలువరించలేదు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ వేణుగోపాల్, ఏపీడీ అప్పారావు, జిల్లా విజిలెన్స్ అధికారి అమరేష్, ఎంపీపీ వాణిశ్రీ, ఎంపీడీవో రామప్రసన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బుజ్జమ్మ, స్థానిక సర్పంచ్ పద్మమ్మ పాల్గొన్నారు.

ఆకలితో అలమటించిన కూలీలు...

ఉదయం 10.30 గంటలకు సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఉంటుందని అధికారులు ఉపాధి హామీ కూలీలకు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. సమావేశానికి రావాలని కోరారు. దీంతో కూలీలు ఉదయం 10.30కి మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. సమావేశం 2 గంటలు ఆలస్యంగా 12.30 ప్రారంభమైంది. రాత్రివరకు కొనసాగింది. కూలీలు తమ గ్రామానికి సంబంధించి ఎప్పుడు చదువుతారోనని వారి ఊరు పేరు వచ్చేవరకు అక్కడే వేచి ఉన్నారు. సమావేశానికి వచ్చిన కూలీలకు అధికారులు భోజన ఏర్పాట్లు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆకలితో అలమటించి పోయారు. కనీసం వారికి మంచి నీటి సౌకర్యం కూడా కల్పించకపోవడంతో కొందరు కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



మూడు నెలలు గడిచినా కూలీ డబ్బులు రాలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న కూలీలు

గుండెపోటుతో సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్ మృతి



మృతుడు గోప్యానాయక్(ఫైల్), మృతుడి భార్యకు ఆర్థిక సహాయం అందజేస్తున్న కృష్ణంరాజ్

యాలాల: గుండెపోటుతో సాక్షరభారత్ గ్రామ కో-ఆర్డినేటర్ మృతి చెందాడు. యాలాల మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన గోప్యానాయక్(35) సాక్షరభారత్ గ్రామ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్నాడు. గోప్యానాయక్ గ్రామ కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తూ తాండూరులో 6 నెలలుగా ఓ భోజనహోటల్‌ను నడుపుకుంటూ జీవిస్తున్నాడు. గురువారం సాయంత్రం అతడికి ఒక్కసారిగా గుండెపోటు వచ్చింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని తాండూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించిన వైద్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో అతడిని నగరంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గోప్యానాయక్ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య సోనిబాయి, ఇద్దరు కుమారులు, ఓ కూతురు ఉంది. శుక్రవారం గోప్యానాయక్ అంత్యక్రియలు గ్రామంలో నిర్వహించారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి...

గుండెపోటుతో మృతి చెందిన గోప్యానాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సాక్షరభారత్ జాతీయ అధ్యక్షుడు కృష్ణంరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోప్యానాయక్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి రూ..5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడి భార్య సోనిబాయికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల కో-ఆర్డినేటర్ సాయిలు, వివిధ గ్రామాల కో-ఆర్డినేటర్లు ఉన్నారు.

జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య



అనంతయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

పరిగి : జీవితంపై విరక్తితో ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మండల పరిధిలోని తొండపల్లి గ్రామానికి చెందిన మంగలి అనంతయ్య(65)కు భార్య నాలుగేళ్ల క్రితమే మృతి చెందింది. అనంతయ్యకు ఉన్న నలుగురు కొడుకులు వేర్వేరుగా ఉంటున్నారు. తనను ఎవరూ పట్టించుకోవడం లేదని కొంతకాలంగా మనోవేధనతో కుమిలిపోతున్నాడు. దీంతో గురువారం రాత్రి అన్నంతిన్న తర్వాత గ్రామ శివారులోని మామిడి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం చూసిన కొడుకు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణ తెలిపారు.

కారు ఢీకొని యువకుడికి గాయాలు



గాయపడిన శ్రీనివాస్

పూడూరు : మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్(35) ద్విచక్రవాహనంపై వికారాబాద్ మండలం ఎన్నెపల్లిలోని బంధువుల ఇంటికి వెళుతున్నాడు. మండల పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలోకి రాగానే వికారాబాద్ నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడి తలకు, నోరుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని 108లో వికారాబాద్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు నిర్వహించి అనంతరం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ అతివేగం, అజాగ్రత వల్లే ఈ ప్రమాదం జరిగింది. బాధితుడి తమ్ముడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చన్‌గోముల్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

రేషన్ సరఫరాలో ప్లాస్టిక్ బియ్యం ?

ప్లాస్టిక్ బాల్‌గా మారిన అన్నం

కొడంగల్ : ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ సరఫరా లో ప్లాస్టిక్ బియ్యం వచ్చినట్లు లబ్ధిదారులు అనుమానం వ్యక్తం చేశారు. గత నెలలో రేషన్ దుకాణం ద్వారా సరఫరా చేసిన బియ్యాన్ని లబ్ధిదారులు వండటంతో అవి ముద్దగా బాల్‌లా మారడం ఆందోళనను కలిగించింది. లబ్ధిదారుల కథనంమేరకు... మండల పరిధిలోని పెద్దనందిగామ గ్రామం లో జూలై నెలలో రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. బియ్యాన్ని తీసుకెళ్లిన గ్రామస్థులు ఈడిగి సాయప్ప, బంధయ్యగౌడ్, దశరథ్, హన్మంతు శుక్రవారం ఇళ్లలో వండటం జరిగింది. అన్నం తింటున్న క్రమంలో పరిశీలించగా మెత్తగా ప్లాస్టిక్ మాదిరిగా ఉండటం కనిపించింది. వండిన అన్నం ముద్దలా మారి ప్లాస్టిక్ బాల్‌లా ఎగరడం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి అన్నాన్ని పరిశీలించారు. అనంతరం ప్లాస్టిక్ బియ్యం వచ్చి ఉంటాయని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ వెంకటేశ్‌కు లబ్ధిదారులు సమాచారం అందజేశారు. దీంతో వీఆర్వో రాంరెడ్డి తదితరులు గ్రామానికి చేరుకుని పంపిణీ చేసిన రేషన్ బియ్యంతో పాటు వండిన అన్నాన్ని పరిశీలించారు. పూర్తి వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు తహసీల్దార్ విలేకరులకు తెలిపారు.



ప్లాస్టిక్ బాల్‌లా మారిన రేషన్ బియ్యం అన్నం

దేవతా విగ్రహాల ధ్వంసం కేసులో

పోలీసుల అదుపులో ముగ్గురు అనుమానితులు ?

తాండూరు రూరల్ : విగ్రహాల ధ్వంసం కేసులో ముగ్గురు అనుమానితులను కరన్‌కోట్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. వీరిని పోలీసులు విచారిస్తున్నట్లు తెలిసింది. కాగా, ఈ దొంగలే విగ్రహాలు ధ్వంసం చేసినట్లు పోలీసులు నిర్ధారించినట్లు విశ్వసనీయ సమాచారం. తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామ శివారులోని 2 కిలో మీటర్ల దూరంలో పురాతన బంగారమ్మ దేవాలయం ఉంది. జూలై 20న దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి విగ్రహాలను ధ్వంసం చేసి పారిపోయారు. ఇది గమనించిన స్థానికులు కొందరు జూలై 28న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని అదేరోజు తాండూరు డీఎస్పీ రాంచంద్రుడు, సీఐ సైదిరెడ్డి, ఎస్ఐ రేణుకరెడ్డి సందర్శించి విచారించారు. అక్కడే వ్యవసాయ పొలంలో ఉన్న రైతు శేఖర్‌ను పోలీసులు ప్రాథమికంగా విచారించగా, కర్ణాటక వాసి ఒక రోజు బంగారమ్మ దేవాలయం ఎక్కడుంది ? ఎలా వెళ్లాలి అంటూ ఆరా తీసినట్లు పోలీసులకు తెలిపాడు. దీంతో పోలీసులు కర్ణాటక ప్రాంత వాసులే ఈ పనిచేసి ఉండవచ్చని భావించి సీసీ కెమెరాల పుటేజీలను దేవాలయం వద్ద దొరికిన ఆధారాలతో విచారణ ముమ్మరం చేశారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను పంపించారు. కర్ణాటకలోని యాద్గిర్, దుద్దునూరు ప్రాంతాలలో ఉన్న వారిపనే అయి ఉండవచ్చని గుర్తించి ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితులు విగ్రహాలను ధ్వంసం చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. నేడో రేపో మీడియా ముందు నిందితులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



ధ్వంసం చేసిన బంగారమ్మ దేవతల విగ్రహాలు(ఫైల్)

పేకాటరాయుళ్లపై కేసు

యాలాల : పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వరగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పేకాట స్థావరంపై దాడి చేయగా అగ్గనూర్‌కు చెందిన పెంటప్ప, నాగరాజు, నరేష్, బి.నర్సింహులు, నర్సింహులు పేకాట ఆడుతున్నారని ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ చెప్పారు. పేకాటముక్కలతో పాటు రూ..5010 స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. పట్టుబడినవారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామ చాకల్‌పల్లి తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పరిగి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పలకలు విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులకు వివేకానంద యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీశైలం నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యువజన ఉపాధ్యక్షుడు బాబయ్య, హెచ్‌ఎం రమేష్, ఛైర్మన్ గోపాల్‌నాయక్ పాల్గొన్నారు. - కులకచర్ల



ఇంటర్వ్యూ



రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు

అనసూయ, ఎంపీటీసీ, పరిగి-04

పరిగి: పరిగి పట్టణంలోని ఎంపీటీసీ-04 నియోజకవర్గ పరిధిలోని రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని -04 ఎంపీటీసీ అనసూయకృష్ణ తెలిపారు.

ప్ర: మీరు ఎన్నికైన తర్వాత ఎన్ని నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారు.?

జ: ఎంపీ నుంచి రూ.99 వేలు, రూ.20 లక్షలు, ఏసీడీపీ, ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.

ప్ర: మండల పరిషత్ నిధులు మీ వాటా మీకు కేటాస్తున్నారా..?

జ: మండల పరిషత్ నిధుల గురించి అధికారులు చెప్పడం లేదు. మండల పరిషత్‌లో మేం ప్రతిపక్ష సభ్యురాలిగా ఉన్నందున కూడా తనకు నిధులు కేటాయించడంలో వివక్షతను చూపిస్తున్నారు. మహిళ సభ్యులకు గుర్తింపునివ్వడం లేదు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

డీఆర్‌డీవో పీడీ జాన్సన్

దోమ: కస్తుర్బా గాంధీ పాఠశాలలో మెను ప్రకారం భోజనం అందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీవో పీడీ జాన్సన్, ఏఎస్‌వో నర్సింహ్మారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజీజ్‌ఉన్నీసా, డిప్యూటీ తహసీల్దార్ చౌకత్‌ఆలీ, ఆర్ఐ సురేష్‌కుమార్, ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులకచర్లలో...

కులకచర్ల: కులకచర్ల కస్తుర్బా గాంధీ పాఠశాలను శుక్రవారం ప్రత్యేక అధికారులు ప్రత్యేక తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా ఆడిటర్ అధికారి బాబా తనిఖీ చేశారు. పాఠశాలలోని 26 రకాల రికార్డులు ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల, సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉన్నాయని కితాబు ఇచ్చారు. పాఠశాలలోని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. రికార్డులను ఆడిట్ అనంతరం అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌శంకర్, ఎంఈవో అబీద్‌హైమద్, గిర్దావర్



కస్తుర్బా గాంధీ పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఆడిట్ అధికారి

అనంతసేన్‌రావు, ఇన్‌చార్జి వీఆర్వో మోహన్ పాల్గొన్నారు.

నస్కల్ కస్తుర్బాను సందర్శించిన అధికారులు

పరిగి: మండల పరిధిలోని నస్కల్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం సాయంత్రం అధికారులు సందర్శించారు. పరిగి తహసీల్దార్ అబిద్‌అలీ, అసిస్టెంట్ అధికారి అనిల్‌లు ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కస్తూర్బా పాఠశాలలో అభరిశుభ్రతను చూసి తహసీల్దార్ అబిద్‌అలీ అశ్యర్యం వ్యక్తం చేశారు. డ్రైనేజీ సరిగ్గా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుగుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. తాగునీటికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్‌కు నివేధించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

రవాణ వ్యవస్థ బాగుతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు: గ్రామీణ ప్రాంతాలలో రహదారులు అభివృద్ధి చెందితేనే రైతులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని సోమన్‌గుర్తి పంచాయతీ పరిధిలో మదర్సకు వెళ్లేందుకు రూ.లక్షతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. తన ఎమ్మెల్యే కోటా నిధుల ద్వారా ఈ సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభానయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రమాదేవీవిశ్వనాథం పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరిన సమ్మె

విద్యుత్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

పరిగి: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల సెంటర్‌లో, స్పాట్ బిల్ కలెక్టర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ, 10 నుంచి 15 ఏళ్లుగా కార్మికులుగా పని చేస్తున్న తమకు కనీస వేతనం కూడా చెల్లించడం లేదన్నారు. తమకు నెలకు కనీస వేతనంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్‌లు కన్పించాలన్నారు. అలాగే తమకు బీమా సౌకర్యం కూడా కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీఎం నాయకులు ఆనంద్, జంగయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.

'బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయాలి'

కులకచర్ల: ప్రతి ఒక్క ఉపాధి కూలి బ్యాంక్ ఖాతాకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని మండల ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి బాల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో హరితహారం కార్యక్రమంపై మండల పరిధిలోని అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. మండల పరిధిలో 11 లక్షల 60 మొక్కలు నాటాల్సి ఉండగా ప్రస్తుతం 3 లక్షల, 29.826 మొక్కలు నాటడం జరిగిందన్నారు. నాటిన ప్రతి మొక్క వివరాలు గ్రీన్ రిజిస్టారులో నమోదు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ శ్రీనివాస్‌శంకర్, ఏవోపాండు, ఏపీవో మల్లికార్జున్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో శ్మశానవాటిక నిర్మాణం

పూడూరు: రూ.10 లక్షలు వెచ్చించి శ్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఉపాధి హామీ ఈసీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల పరిధిలోని సోమన్‌గుర్తిలో గ్రామ పెద్దలు సుభానయ్య, విశ్వనాథం, సుభాన్‌రెడ్డిలతో కలిసి శ్మశాన వాటిక నిర్మాణ పనులు వారు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రూ.10 లక్షల ఉపాధి నిధులతో స్మశాన వాటికలు, షెడ్, మంచినీటి ట్యాంక్, మూత్రశాలలు, మౌలిక వసతులు కల్పించనున్నామన్నారు.

రజకులకు ప్రత్యేక ప్యాకేజీనివ్వాలి

కులకచర్ల: రాష్ట్రంలోని రజకులకు ప్రత్యేక ఫ్యాకేజీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర రజక సంఘం సంయుక్త కార్యదర్శి పెద్దలాల్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం కులకచర్లలో మండల నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో రజకులు ముందుండి పోరాడారని, అందుకు నిదర్శణం పోరాట యోధురాలు ఐలమ్మనే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్దలాల్ రాములు, కార్యదర్శి అనంతయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.

రజక సంఘం నూతన కమిటీ

కులకచర్ల రజక సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా రామయ్య, ఉపాధ్యక్షులుగా మొగులయ్య, యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కార్యదర్శి రాములు, కోశాధికారి యాదయ్య, ప్రచార కార్యదర్శులు వెంకట్‌నర్సింహులు, సంయుక్త కార్యదర్శి రాజు, సలహాదారులుగా యాదయ్య, చిన్న నర్సింహులు, బాబురావు ఎన్నికయ్యారు.

నాలాలో అక్రమ నిర్మాణాల నిలిపివేత

- నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసిన అధికారులు
- అతిక్రమించి నిర్మిస్తే కూల్చివేస్తాం

పరిగి: పరిగి పట్టణంలోని నాలాలో అక్రమంగా ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం పంచాయతీ అధికారులు నిలిపివేశారు. పనులు చేస్తుండగా సామగ్రి స్వాధీనం చేసుకోవడంతోపాటు, సంబంధిత వ్యక్తులకు అధికారులు నోటీస్‌లు కూడా జారీ చేశారు. పరిగి పట్టణంలోని కొత్తకుంట నాలా సంబంధించి 256 సర్వేనంబర్‌లో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే దీనిపై స్థానికుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేసి తొమ్మిది ఇళ్లు అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెల్చారు. అయితే వీరి ఇళ్ల నిర్మాణాల అనుమతులను రద్దు చేయాలని రెవెన్యూ అధికారులు లేఖ



నోటీస్ ఇస్తున్న అధికారులు

కూడా రాశారు. అయినా అక్రమ నిర్మాణదారులు అధికారుల ఆదేశాలను ఖాతారు చేయకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయంపై పరిగి పంచాయితీ కార్యదర్శి ఆశోక్, సహాయ కార్యదర్శి సంపత్‌కుమార్ తమ సిబ్బందితో శుక్రవారం అక్రమ నిర్మాణ ఇళ్లను పరిశీలించారు. నిర్మాణ పనులను నిలిపివేయించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నవారికి నోటీస్‌లు జారీ చేసినట్లు కార్యదర్శి ఆశోక్ తెలిపారు. నిర్మాణాలు అక్రమంగా కొనసాగిస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు.

'సమాజ సేవలో భాగస్వాములు కావాలి'

పూడూరు: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ పాల్పంచుకోవాలని యంగ్ లీడర్స్ ఛైర్మన్ ఫైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పూడూరు మండల కేంద్రంలో టీఆర్ఎస్ యువజన విభాగం యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో పూడూరులో రక్త పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 200కు పైగా మందికి రక్త పరీక్షలు నిర్వహించి బ్లడ్ గ్రూప్ ధ్రువ పత్రాలు అందజేశారు. అనంతరం పూడూరు సొసైటీ ఛైర్మన్ నర్సింహారెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రక్త పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో యంగ్ లీడర్స్ జిల్లా కో-ఆర్డినేటర్ లిఖిల్, నాయకులు రాజేందర్, తాజోద్దీన్, హరీశ్వర్‌రెడ్డి, సందీప్, విజయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

పరిగి: పరిగి పట్టణంలోపాటు, ఆయా గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలో సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు సంతోష్ పాల్గొన్నారు.

కులకచర్లలో...

కులకచర్ల: కులకచర్ల కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులు వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులంతా ఉపవాస దీక్షతో పాటు వరలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

పరిగి: సీఎం కేసీఆర్ వామపక్షాల కాలం చెల్లిందని ఎగతాలి చేసి మాట్లాడడాన్ని నిరసిస్తూ, శుక్రవారం పరిగిలో సీపీఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దాహనం చేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్య మాట్లాడుతూ, వేములఘాట్‌లో కమ్యూనిస్టులు కిరికిరి పెడుతున్నారని, ఉద్యమాల పట్ల సీఎం తమ నైజాన్ని వెళ్లగక్కాడని విమర్శించారు. ప్రజాఉద్యమాలను చులకనగా మాట్లాడిన సీఎంను ప్రజలే భరతం పట్టే రోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం కార్యకర్తలు రవి, యాదిగిరి, బాలయ్య, భీమయ్య, సుధాకర్, రాజు, మొగులయ్య పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కార్యకర్తలు

'శాపంగా మారిన సీపీఎస్ విధానం'

పరిగి: సీఎంఎస్ విధానం ఉద్యోగులకు శాపంగా మారిందని టీయూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.గోపాల్, జిల్లా కార్యదర్శి సత్యానారాయణరెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్‌లో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ, కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేస్తేనే ఉద్యోగులకు భద్రత ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కరుణాకర్, నరేందర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రాజు, గోపాల్, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

'మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలి'

దోమ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని డీఆర్‌డీవో పీడీ జాన్సన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయతీలో 40 వేల మొక్కలు నాటేందుకు నియమించిన అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజీజ్‌ఉన్నీసా, ఎంపీడీవో హరినాథ్‌గౌడ్, ఎంఈవో హరిశ్చందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ జాన్సన్



సాక్షరభారత్‌లో విధులు నిర్వహిస్తూ గుండె పోటుతో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. యాలాల్ మండలంలోని దౌలాపూర్ గ్రామ సాక్షరభారత్ కో ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న గోపాల్‌నాయక్ గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం సాక్షరభారత్ యూనియన్ తరపున కృష్ణంరాజు, మండల కో ఆర్డినేటర్ సాయప్ప ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సాక్షరభారత్ కో ఆర్డినేటర్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు. **కొడంగల్**

డీసీసీబీ బ్యాంకు మేనేజర్‌పై
కలెక్టర్‌కు ఫిర్యాదు

బొంరాస్‌పేట్: మాడిగేజ్ ఇల్లును రద్దు చేసుకునేందుకు బ్యాంకు మేనేజర్ లంచం అడుగుతున్నాడని తుంకిమెట్ల గ్రామానికి చెందిన ఓ రైతు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. బాధితుడి వివరాల మేరకు తుంకిమెట్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన సొంత గ్రామంలో గల ఇంటి నెంబర్ 2-54ను 2010లో మాడిగేజ్ చేసి రుణం పొందాడు. ఆ రుణాన్ని విడతల వారీగా చెల్లించి మాడిగేజ్‌ను రద్దు చేయాలని కొడంగల్ కో ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్‌ను కోరగా లంచం కావాలని మేనేజర్ అడిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. రూ.25వేలు ఇస్తేనే మాడిగేజ్ పత్రాలపై సంతకాలు చేయనని మేనేజర్ తెలిపినట్లు ఆరోపిస్తూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ దివ్యకు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఫిర్యాదు పత్రాన్ని విలేఖరులకు అందించారు. లంచం అడిగే అధికారులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరినట్లు తెలిపాడు.

మూఢనమ్మకాలతో ప్రాణాలు బలి

కొడంగల్‌రూరల్: ప్రస్తుత ఆధునిక యుగంలో చంద్ర మండలంపై మానవుడు ఇంటిని నిర్మించి నివసించే స్థాయికి ఎదిగినా... గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ప్రజలు మూఢనమ్మకాలనే నమ్ముతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో కలాది రూపాయలను వెచ్చిస్తూ టీకాలు, మందులను అందుబాటులో ఉంచుతున్నా వైద్య సేవలను వినియోగించుకోడంలో ప్రజలు విఫలం చెందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాము, తేలు కాటు వేసిన వెంటనే ఆసుపత్రికి వచ్చి యాంటివీనమ్ ఇంజక్షన్‌ను తీసుకుంటే పాముకాటుకు గురైన వ్యక్తి సురక్షితంగా ఉండేందుకు అవకాశం ఉంటుంది. కానీ ప్రజలు ఆసుపత్రులు వద్దు అనే రీతిలో గ్రామాల్లోని మంత్రగాళ్ల దగ్గరికి వెళ్లి వైద్యం చేయించుకోవడం శోచనీయం. గత పది రోజుల క్రితం పెద్దనందిగామ గ్రామంలో ఓ మహిళ పాముకాటుకు గురైతే ఆసుపత్రికి వెళ్లకుండా మంత్రగాళ్లను ఆశ్రయించడంతో సరైన సమయంలో వైద్యం అందక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మూఢ నమ్మకాలను నమ్మరాదని అధికారులు, పోలీసు శాఖ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అప్పుడప్పుడు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా ఫలితం లేకపోతోంది.



పాముకాటుకు గురై మృతి చెందిన మహిళ(ఫైల్)

మూఢ నమ్మకాలను నమ్మరాదు...



విష సర్పాలు పాము, తేలు, విష పురుగులు కాటు వేసిన సమయంలో ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్సలు చేసుకోవడం శ్రేయస్కరం. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు నేటికీ మూఢ నమ్మకాలను నమ్ముతూ మంత్రగాళ్లను ఆశ్రయించడం శోచనీయం. ప్రభుత్వాసుపత్రులకు వెళితే యాంటి వీనమ్ ఇంజెక్షన్‌ను ఇవ్వడం జరుగుతుంది.

ప్రతాప్‌చౌహాన్, ప్రభుత్వాసుపత్రి వైద్యులు

'స్వదేశీ సురక్ష ఉద్యమాన్ని కొనసాగిస్తాం'



పోస్టర్‌ను విడుదల చేస్తున్న విశ్వ హిందూ పరిషత్ నాయకులు

కొడంగల్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతీయ స్వదేశీ ఉద్యమంలో భాగంగా హిందు వాహిని తెలంగాణ రాష్ట్రంలో స్వదేశీ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని హిందు వాహిని జిల్లా అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, ధర్మ జాగరణ ప్రముఖ్ భానుప్రకాశ్ అన్నారు. జాతీయ స్వదేశీ సురక్ష ఉద్యమంలో భాగంగా శుక్రవారం స్థానిక చైనా బజార్ దుకాణం బోర్డును తొలగించి స్వదేశి జాగరణ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశాన్ని దెబ్బ తీసేందుకు ఎన్నో దేశాలు కుట్ర పన్నుతున్నాయని, అందులో ప్రధానంగా చైనా తన దేశంలో తయారు చేసిన వస్తువులను మన దేశంలో అమ్ముతూ దేశ సంపదను తరలించుకు వెళ్తుందన్నారు. దీంతో మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయడమే కాకుండా పాకిస్తాన్‌కు మద్దతుగా ఆయుధాలను సరఫరా చేస్తూ దేశాన్ని నాశనం చేయాలనే కుట్రతో దేశ సైనికులను కవ్విస్తూ తన భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. చైనా వస్తువులను తిప్పి కొట్టేందుకు హిందు వాహిని తెలంగాణ వ్యాప్తంగా చైనా హఠావో...భారత్‌కో బచావో అనే నినాదంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టిందన్నారు. చైనా పేరుతో ఉన్న అన్ని మార్కెట్‌లను భారత్ మార్కెట్‌లుగా మార్చుకోవాలిసిందిగా వ్యాపారులు కృషి చేయాలన్నారు. పట్టణంలోని చైనా బజార్ పేరును భారత్ బజార్‌గా మార్చుతూ చైనా వస్తువులను నిషేధించాలని కోరారు. కార్యక్రమంలో హిందు జాగరణ సమితి నాయకులు వెంకటేష్, శేఖర్, అనిల్ సింగ్, శ్రీనివాస్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో తహసీల్దార్ తనిఖీ

కొడంగల్‌రూరల్: కస్తూర్బా గాంధీ పాఠశాలలోని వసతులు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై తహసీల్దార్ వెంకటేష్ పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో రికార్డులు, బియ్యం స్టాకు, మధ్యాహ్న భోజనం తదితర వాటిని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారా అంటూ విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మధ్యాహ్న భోజనం రికార్డులు తదితర వాటిని పరిశీలించిన అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

'ప్రపంచం భారత యువశక్తి వైపు చూస్తోంది'



సమావేశంలో మాట్లాడుతున్న పైలెట్ రోహిత్‌రెడ్డి

బొంరాస్‌పేట్: ప్రపంచం అంతా భారత యువశక్తి వైపు చూస్తుందని యంగ్ లీడర్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గత వారం రోజులుగా మండలంలోని వివిధ గ్రామాల్లో యంగ్ లీడర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు రక్త నమూనాల పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రం బొంరాస్‌పేట్‌లో ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన భారతదేశం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు. ఇందుకు ప్రపంచ పారిశ్రామిక వేత్తలు సైతం భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షితులు అవుతున్నట్లు పేర్కొన్నారు. యువశక్తి ఒక్కటిగా ఉంటే గ్రామాలతో పాటు దేశాలు బాగు పడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువశక్తి కలిసికట్టుగా పని చేస్తే గ్రామాల్లో మౌలిక వసతులు, గ్రామాభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. యువత రక్త గ్రూపులను తెలుసుకునేందుకు బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రక్త పరీక్షలు నిర్వహించి రక్త గ్రూపులను తెలియజేయడం జరిగిందన్నారు. యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో యువత రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు విజయ్, గోపాల్, వెంకట్రామ్‌రెడ్డి, మండల యంగ్ లీడర్స్ కన్వీనర్ నరేందర్ సాగర్, యువకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవత్రం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొడంగల్: సకల సంపదలకు మూలమైన లక్ష్మీదేవికి మరో రూపంగా భావించే వరలక్ష్మీ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంతో పాటు తదితర ఆలయాల్లో, ఇళ్లలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కావడంతో మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే తలస్నానాలు ఆచరించి మడి ఆచారాలను పాటిస్తూ నూతన వస్త్రాలను ధరించి ఇళ్లను రంగు వల్లులతో అలంకరిస్తూ చేతులు, కాళ్లకు పసుపు పూసుకోవడం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. హిందు సంప్రదాయం ప్రకారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

బొంరాస్‌పేట్‌లో...

బొంరాస్‌పేట్: శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకొని భక్తులు ఘనంగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. మహిళలు ఇళ్లలో వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించి ఉపవాస దీక్షలు చేపట్టారు. మండల కేంద్రం బొంరాస్‌పేట్‌లో హనుమాన్ ఆలయంలో సాయంత్రం వేళలో ఏర్పాటు చేసిన సామూహిక వరలక్ష్మీ వ్రతంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తుంకిమెట్లలో వరలక్ష్మీ వ్రతం

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులో నిర్లక్ష్యం

కొడంగల్: ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మతులో నిర్లక్ష్యం వహించడంతో పంటలు ఎండిపోవడం కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండల పరిధిలోని పెద్ద నందిగామ సబ్ స్టేషన్ పరిధిలో తరచూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోవడంతో పంటలు ఎండిపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కోసం మహబూబ్ నగర్‌కు తీసుకువెళ్లారు. మహబూబ్‌నగర్ మరమ్మతు కేంద్రం నుంచి మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను రైతులకు అందించారు. రైతులే స్వయంగా వాహనాన్ని ఏర్పాటు చేసుకొని సుదూర ప్రాంతాలకు తీసుకువెళ్లడం భారంగా మారుతుందని రైతులు మల్లేశం, సత్తిరెడ్డి, బసిరెడ్డి, అంబరప్ప, గోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుతో అందించి పంటలను కాపాడాలని కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సీపీఎం నాయకులు

కొడంగల్‌రూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్ వామపక్షాలకు కాలం చెల్లిందని అహంకార పూరితంగా మాట్లడటం సరైంది కాదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లయ్య అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వారు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంఘాలకు కాలం చెల్లిందంటూ కేసీఆర్ అహంకార పూరితంగా మాట్లడటం తగదన్నారు. కమ్యూనిస్టులతో పెట్టుకున్న హిట్లర్ సైతం కాలగర్భంలో కలిసిపోయాడన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలతో నియంతృత్వ పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్‌ను ఎలక్షన్ కమిషన్‌కు దాఖలు చేసి ఎన్నికల్లో గెలిచారని ఆరోపించారు. సీపీఎం ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, ప్రాజెక్టుల పేరుతో పేదల భూములు తక్కువ ధరకే తీసుకో వద్దని పేర్కొంటుందన్నారు. ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టానికి బదులుగా 2017 చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తుందన్నారు. ఇసుక మాఫియాతో ప్రభుత్వం చేతులు కలిపి నెరెళ్లలో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా సీపీఎం సీపీఎం నాయకులు లక్ష్మణ్, యాదగిరి, ఎల్లప్ప, మాణిక్యప్ప, వెంకట్‌నరేందర్, బీరప్ప, నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రమాదస్థలిలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు

అనంతగిరి : ఇటీవల పట్టణంలోని ప్రయివేటు పాఠశాల బస్సు ప్రమాదానికి గురైన ప్రాంతంలో ఆర్‌అండ్‌బీ అధికారులు స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఎన్నెపల్లి చౌరస్తాలోని పరిగికి వెళ్లే రోడ్డులో స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ప్రమాదం జరిగాక స్పందించడం కాకుండా ప్రమాదం జరగకముందే భద్రతా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.





అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జేసీ సురేష్ పొద్దార్

హరితహారాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దార్

మోమిన్‌పేట : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న హరితహారం కార్యక్రమాన్ని నోడల్ అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని, అధిక సంఖ్యలో మొక్కలు నాటేలా ప్రత్యేకంగా దృష్టిసారించాలని జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దార్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో హరితహారం లక్ష్యాలను చేరుకోవడం కోసం ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు. గుంతలు తీసిన చోట మొక్కలను ఎప్పటికప్పుడు నాటి నీరుపోసి సంరక్షించుకోవాలని ఆయన తెలిపారు. హరితహారాన్ని పెంపొందించడానికి ముందుకువచ్చే వారిని భాగస్వామ్యులను చేసి మొక్కల పెంపకం ముందుకు తీసుకెళ్లాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం పాటించేందుకు మరుగుదొడ్ల నిర్మాణం 100 శాతం చేయాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం పాటించేలా శ్రద్ధ చూపాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాహెదాబేగం, ఏపీవో అంజిరెడ్డి, మండల, గ్రామ స్థాయి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి : వోఎస్‌డీ ప్రవీన్‌కుమార్

బంట్వారం : హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలంటే నీళ్లు పోయాల్సిందేనని ఓఎస్‌డీ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నాటిన ప్రతి మొక్కను పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత సెక్టోరియల్, నోడల్ అధికారులేదన్నారు. గ్రామాల వారిగా ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి రోజు గ్రామంలో ఎవరు మొక్కలు నాటిన వాటిని అందులో నమోదు చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు నాటిన మొక్కలకు నీళ్లు పోసేందుకు చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతాలు



సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు

ధారూరు : మండలంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలను భక్తిశ్రద్ధలతో చేశారు. చుట్టుపక్కల ముత్తయిదువులను వ్రతానికి ఆహ్వానించి వాయినాలను సమర్పించారు. ధారూరులోని హనుమాన్ దేవాలయంలో శ్రీ భారతి విద్యామందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు పాల్గొని పూజలు చేశారు.

నేడు శని త్రయోదశి

మోమిన్‌పేట : శని త్రయోదశి పర్వదినం పురస్కరించుకుని మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో వెలిసిన శనైశ్చరస్వామికి ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వాహక అధికారి శేఖర్‌గౌడ్ తెలిపారు. శని త్రయోదశి సందర్భంగా స్వామి వారిని దర్శించుకునే భక్తుల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు దైవదర్శనం చేసుకునే వస్తు సామాగ్రిని ఆలయ ప్రాంగణంలోనే లభిస్తాయని ఆయన తెలిపారు.

ఆకట్టుకుంటున్న చేనేత వస్త్రాలు

వికారాబాద్‌లో 12 వరకు కొనసాగనున్న ప్రదర్శన

అనంతగిరి : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్‌లో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర కళా ప్రదర్శన అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుంది. మూడు రోజులుగా వస్త్ర ప్రదర్శనకు భారీగా పట్టణ ప్రజలు తరలివస్తున్నారు. ఇందులో మహిళలకు సంబంధించిన బ్యాగులు, ఎంపోరియం వస్తువులు, దుస్తులు, గృహం, వంటగదికి సంబంధించిన వస్తువులు ఉండటంతో మహిళలు ఈ వస్త్ర ప్రదర్శనకు వచ్చేందుకు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. రాష్ట్రంలో చేనేతకు ఆదరణ కరువవడంతో నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న అభిప్రాయంతో ఈ పరిశ్రమను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈనెల 7న ఒక్కరోజు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి చేనేత వస్త్రాలను ధరించి విధులకు హాజరుకావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో ఈ వస్త్ర ప్రదర్శనకు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు మహిళలు, పురుషులకు సంబంధించిన వివిద రంగుల చేనేత వస్త్రాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. వస్తువులు చవకగా ఉండటం అదే విదంగా స్థానికంగా తయారవుతాయన్న సెంటిమెంట్‌తో వస్త్రాలను ధరించేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. మిషన్‌లు, కెమికల్‌తో కాకుండా తయారయ్యే వస్తువులు వాడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. ఈనెల 12 వరకు ఈ ప్రదర్శన కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9నుంచి రాత్రి 8గంటల వరకు ప్రదర్శన ఉంటుందని చెప్పారు.



వికారాబాద్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర కళా ప్రదర్శన

రైతులకు సహకార బ్యాంకులు మేలు

ఎమ్మెల్యే సంజీవరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

బంట్వారం : జాతీయ బ్యాంకుల కన్నా రైతులకు సహకార బ్యాంకులే మేలని ఎమ్మెల్యే బి.సంజీవరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించే గోదాంకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జాతీయ బ్యాంకులు వడ్డీల రూపంలో రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం అందించే పంట రుణమాఫీలో అధిక వడ్డీని వసూలు చేస్తున్నాయన్నారు. సహకార సంఘం బ్యాంకులో రైతులకు వడ్డీ లేకుండా రుణాలు అందించిందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. జిల్లా సహకార సంఘం చైర్మన్ పెట్టారెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాట మేరకు బంట్వారం సంఘానికి రెండు కోట్లకు పైగా రుణాలకు అలాట్‌మెంట్ ఇచ్చామని, ఇవేకాక అవసరమైతే ఎక్కువగానే రుణాలు ఇచ్చేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం తొర్మామిడి గ్రామంలో టీఆర్‌ఎస్ నాయకుడి తండ్రి చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుజాత, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ ప్రవీణ్‌కుమార్, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తనిఖీలు

ధారూరు : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సివిల్ సప్లై విభాగం డిప్యూటీ తహసీల్దార్ ఫయాజ్, ధారూరు ఆర్‌ఐలు యాదయ్య, శ్రీలతలు కేజీబీవీలోని పలు రికార్డులను తనిఖీచేశారు. పాఠశాలలో విద్యార్థినుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించగా 6మంది విద్యార్థినులు దీర్ఘకాలికంగా గైర్హాజరులో ఉన్నట్లు గుర్తించారు. మరో 29మంది విద్యార్థినులు గైర్హాజరైనట్లు తనిఖీల్లో తేలింది. తాగునీటి సమస్య, డ్రైనేజీ, కుళాయిలు పనిచేయకపోవడం, స్కావెంజర్ లేకపోవడం వంటి సమస్యలను విద్యార్థినులు వీరికి వివరించారు. ఫిజిక్స్ తరగతులు జరగటం లేదని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.



ధారూరులో కేజీబీవీలో తనిఖీలు చేస్తున్న రెవెన్యూ అధికారులు

బంట్వారంలో...

బంట్వారం : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్, సీనియర్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ అధికారి ఎండీ నవీద్‌లు మధ్యాహ్నం సందర్శించి పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో హాస్టల్‌ను సందర్శించి పరిసరాలను పరీక్షించారు. తాగునీరు, భోజనం తయారీ, పంట గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వీరి వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జగదాంబలు పాల్గొన్నారు.

నవాబుపేటలో...

నవాబుపేట : మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలను తహసీల్దార్ యాదయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో లైట్లు, ఫ్యాన్లు లేవని విద్యార్థులు తహసీల్దార్ దృష్టికి తెచ్చారు. పీఈటీ టీచర్ లేక విద్యార్థులు యోగ వ్యాయామం చేయడం లేదని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి గురుప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నిర్మల ఉండి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు.

వర్షాలు పడాలని పూజలు

బంట్వారం : వర్షాలు కురిసి పాడి పంట బాగుండాలని కోరుతూ శుక్రవారం కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామంలో గ్రామస్థులు గుట్టమీద పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు అక్కడికి చేరుకుని పీర్ల వద్ద వర్షం కోసం యాగం చేశారు. పీర్లను నీటితో శుద్ధిచేసి పూజలు గావించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

విఠల్‌రెడ్డి, మర్పల్లి ఎస్ఐ





మర్పల్లి : మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు, యువతకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ప్ర : రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ : ప్రతిరోజు వాహనాలను తనిఖీచేసి వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాలు అరికట్టే ప్రయత్నం చేస్తున్నాం.

ప్ర : రాత్రి సమయాల్లో గస్తీలు ఎలా నిర్వహిస్తున్నారు?

జ : సిబ్బందిని బైక్‌లపై ఇతర గ్రామాలకు పంపిస్తూ, మండలంలో ప్రతి గ్రామాన్ని గస్తీ చేస్తూ అనుమానం వచ్చిన వ్యక్తులను అదుపులోకి తీసుకుంటున్నాం.

ప్ర : మండలంలో ఉన్న బెల్టుషాపులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ : ఎప్పటికప్పుడు గ్రామాలు తనిఖీ చేస్తూ ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదుచేసి మద్యం అరికట్టే చర్యలు చేపడుతున్నాం.

ప్ర : వాహనదారులకు ఎలాంటి సూచనలు ఇస్తారు ?

జ : రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

మర్పల్లి తహసీల్దార్‌గా శ్రీనివాస్

మర్పల్లి : మర్పల్లి తహసీల్దార్‌గా శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. మర్పల్లి మండలంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న ప్రేమ్‌కుమార్ వికారాబాద్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీపై వెళ్లడంతో ధారూరులో పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీపై మర్పల్లి మండలానికి వచ్చారు.

ఇక జిల్లాకు డీసీఈబీ

● 1 నుంచి 10 తరగతుల పరీక్షల నిర్వహణ డీసీఈబీదే

● కొత్త జిల్లాలో డీసీఈబీలను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు

వికారాబాద్ ఫీచర్స్: ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన కొనసాగుతున్న జిల్లా ఉమ్మడి పరీక్షల మండలి (డీసీఈబీ)ని వికారాబాద్ జిల్లాకు కూడా విస్తరిస్తూ విద్యా శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల వారీగా 1 నుంచి 10వ తరగతి వరకు అన్ని రకాల పరీక్షల నిర్వహణ బాధ్యతలను డీసీఈబీ నిర్వహిస్తుంది. కొత్త రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు 10 జిల్లాల పేరు మీదే డీసీఈబీలు కొనసాగాయి. ఈ కారణంగా కొత్త జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కొంత ఇబ్బందులు తలెత్తాయి. అయితే దీనిని గుర్తించిన విద్యా శాఖ తాజాగా నూతనంగా ఏర్పడ్డ 21 జిల్లాల్లోనూ డీసీఈబీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో ఇక కొత్త జిల్లాల్లోనూ నూతనంగా ఏర్పాటు చేసే డీసీఈబీల ఆధ్వర్యంలోనే పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం అవసరమైన నిధులను విద్యా శాఖ కొత్త జిల్లాల డీసీఈబీలకు కేటాయించనుంది.

డీసీఈబీ సభ్యులు వీరే..

నూతనంగా ఏర్పాటుచేసే డీసీఈబీల ఎన్నికకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా విద్యా శాఖ విడుదల చేసింది. వీటిని అనుసరించి డీసీఈబీ ఛైర్మన్‌గా జిల్లా విద్యాధికారి, వైస్ ఛైర్మన్‌గా సీనియర్ ఉప విద్యాధికారి, కార్యదర్శిగా సుదీర్ఘ అనుభవం గల ప్రధానోపాధ్యాయుడు లేదా స్కూల్ అసిస్టెంట్ ఉండాలి. ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, గురుకులాలు సహా వివిధ రకాల పాఠశాలల నుంచి 11 మంది సభ్యులను నియమించాలి. ఇక ఎక్స్‌అఫీషియో సభ్యులుగా నోడల్ అధికారులు, జిల్లా పరిధిలోని ఆయా మండలాల విద్యాధికారులు, ఏసీజీఈలు వ్యవహరిస్తారు. ఈ సభ్యుల కాల పరిమితి మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ కమిటీ ఏటా జూన్, సెప్టెంబర్, డిసెంబర్, మార్చిలలో సమావేశం కావాలని అధికారులు సూచించారు.

బల్దియాలో బదిలీలు.. పదోన్నతులు..



తాండూరు: మున్సిపాలిటీలో పనిచేస్తున్న అధికారులు కొందరు బదిలీల కోసం ప్రయత్నిస్తుండగా, మరికొందరికి పదోన్నతులు జరుగనుండటంతో పరిపాలన విభాగం ఖాళీలు ఏర్పడనున్నాయి. జనరల్ బదిలీలు లేనప్పటికీ మెడికల్, రెక్వెస్ట్ బదిలీల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్‌గా ఉన్న సంతోష్‌కుమార్ ఏడాది కాలంగా బదిలీ కోసం ప్రయత్నం చేస్తున్నారు. అనారోగ్య కారణం వల్ల కమిషనర్ సంతోష్‌కుమార్ పెట్టుకున్న రెక్వెస్ట్ బదిలీకి ఉన్నతాధికారులు అంగీకరించినట్లు సమాచారం. కమిషనర్ సంతోష్‌కుమార్ దుబ్బాక మున్సిపాలిటీకి బదిలీ అవుతున్నట్లు తెలిసింది. ఆయన స్థానంలో అక్కడి మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్‌రావు తాండూరుకు రానున్నారు. గతంలో గద్వాల్ మున్సిపల్ కమిషనర్ తాండూరు మున్సిపాలిటీకి వస్తున్నట్లు మున్సిప్‌లో పుకార్లు వ్యాపించినప్పటికీ గద్వాల్ కమిషనర్‌ను అక్కడి నుంచి రిలీవ్ చేసేందుకు ఉన్నతాధికారులు అంగీకరించలేదు. మున్సిపల్ డీఈఈగా ఉన్న సత్యనారాయణ ఇప్పటికే తాండూరు మున్సిపాలిటీలో లాంగ్ స్టాండింగ్ కింద పని చేస్తున్నారు ఆయనకు వివిధ మున్సిపాలిటీలు అదనపు బాధ్యతలున్నాయి. ప్రధాన కార్యాలయానికి డీఈఈకి పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించినప్పటికీ ఇంకా తాండూరు మున్సిపాలిటీ నుంచి రిలీవ్ కాలేదు. మున్సిపల్ అకౌంటెంట్ వరలక్ష్మి రెండు రోజుల క్రితం పదోన్నతిపై బదిలీపై వెళ్లారు. సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కూడా పదోన్నతిపై బదిలీ జరిగే అవకాశాలున్నాయి. తాండూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు రామకృష్ణ, రమేష్, విఠల్, సీనియర్ అసిస్టెంట్ అనిల్ బదిలీ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటికే ఆర్ఐ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న, విఠల్ టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న జీషాన్ సెలవులపై వెళ్లారు. టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్న అధికారి ఇర్షాద్‌కు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి డిప్యూటేషన్‌పై వెళ్లారు. కంప్యూటర్ విభాగంలో కాంట్రాక్ట్ పద్దతిన పనిచేస్తున్న జగదీష్ కూడా తాను పనిచేయలేనని చైర్‌పర్సన్‌కు చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం బల్దియాలో అధికారులు నిరుత్సాహం నిస్సహాయత కొనసాగుతుంది. ఇక్కడ పనిచేయలేమని కొందరు తమకు తాముగా బదిలీ కోసం ప్రయత్నాలు చేసుకోవడం పట్టణంలో చర్చనీయంశమైంది.

బషీరాబాద్ కానిస్టేబుల్ శ్రవణ్‌కుమార్ సస్పెన్షన్

తాండూరు: బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రవణ్‌కుమార్‌ను సస్పెన్షన్ వేటు వేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 21 న కోడంగల్‌లో జరిగిన లారీలు ఢీకొన్న సంఘటనలో విధి నిర్వహణ విషయంలో అక్కడి సీఐ శ్రీనివాస్‌రెడ్డి పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఎస్పీకి ఫిర్యాదులు వెళ్లాయి. సీఐ కూడా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన ఎస్పీ అన్నపూర్ణ శుక్రవారం కానిస్టేబుల్ శ్రవణ్‌కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు.

టీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఖాయం

తాండూరు: ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్న టీఆర్ఎస్‌కి రాబోవు సాధారణ ఎన్నికల నాటికి ప్రజలు వీఆర్ఎస్ పలకడం ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్. ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణం సల్లా గార్డెన్‌లో జరిగిన వికారాబాద్ జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. టీఆర్ఎస్ చరిత్ర ముగిసిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కేసీఆర్ కుటుంబంలోని ఆ నలుగురి కోసమే సాధించినట్లు కనిపిస్తున్నదని ఆయన ఎద్దేవా చేశారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కేసీఆర్ కుటుంబంలోని నలుగురు వ్యక్తులదే కొనసాగుతున్నదని, వారి నాలుగు స్తంభాలాటలో ప్రజలు నలిగిపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్నదని ఎంఐఎం పార్టీయేనని అన్నారు. తెలంగాణ వద్దని వాదించిన వారు నేడు ప్రభుత్వాన్ని శాసిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణకు ద్రోహం చేసినవారు మంత్రులుగా కొనసాగుతున్నారన్నారు. ప్రజలు ఆశించి సాధించిన తెలంగాణ కొందరి చేతుల్లోకే వెళ్లిపోయిందని పేర్కొన్నారు. డ్రగ్స్ కేసు ఓ హైడ్రామా అంటూ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో ఎవరిని వదిలిపెట్టమని చెబుతూనే ఒకరిని అరెస్టు చేయలేకపోయారని, నయీం కేసులో అధికారులు, అధికార పక్షం నేతల పేర్లు బయట పడినా చర్యలు చేపట్టలేదని, ఎంసెట్ పరీక్షా పత్రాలు లీకైనా, మియాపూర్‌లో వేల కోట్ల భూముల స్కాం జరిగినా చర్యలు చేపట్టకుండా ఓ హైడ్రామా చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సమాన వాటా కింద నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం తాము కేటాయిస్తున్నట్లు షోలు చేస్తున్నారని పేర్కొన్నారు. సొమ్ము కేంద్రానిదైతే సోకు రాష్ట్రానిదని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర పాలిత రాష్ట్రాల్లో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. కేంద్రం బీజేపీయేతర రాష్ట్రాలకు కేటాయిస్తున్న నిధులను దారి మళ్లిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కూడా అమలు చేయడం లేదని, కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చకుండా నిధులను ఇతర వైపు మళ్లిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని తరిమికొట్టడం ఖాయమన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం దళిత చరిత్ర హీనులుగా మిగిలిపోనుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణకు బీజేపీ జాతీయ స్థాయిలో పూర్తిస్థాయి మద్దతు ఇచ్చిందని, సాధించిన తెలంగాణ కోసం మళ్లీ పోరాటాలు చేయక తప్పడం లేదని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి హామీగానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిని కాంగ్రెస్ హయాంలో సబితారెడ్డి, టీఆర్ఎస్ హయాంలో మహేందర్‌రెడ్డి పూర్తిగా విస్మరించారని పేర్కొన్నారు. బీజేపీని పూర్తిస్థాయిలో పటిష్టం చేయడంతోపాటు సంస్థాగతంగా పార్టీ యంత్రాంగాన్ని నిర్మించుకుంటున్నామని అన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ బీజేపీని గ్రామాలు, వార్డుల వారీగా తీసుకెళ్లామని, కేంద్ర సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగిందని పేర్కొన్నారు. బీజేపీకి చెందిన అన్ని మోర్చలను పటిష్టం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభు త్వ వైఫల్యాలను ఉద్యమాల ద్వారా ప్రజలకు చేరువగా తీసుకుపోవాలని అన్నారు. సహకార ఎన్నికల్లో బీజేపీ పోటీకి సిద్ధం కావాలని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర బీజేపీ కార్యదర్శి సేరి నర్సింగ్‌రావు, రాష్ట్ర బీజేపీ దీన దయాళ్ జయంతి ఉత్సవాల పర్యవేక్షకులు నంద కుమార్‌యాదవ్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యు.రమేష్, బీజేపీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ బొప్పి అంజలి, రాష్ట్ర నాయకులు నాగారం నర్సింహులు, ప్యాట బాల్‌రెడ్డి, అంతారం లలిత, జిల్లా నాయకులు బొప్పి సురేష్, బంట్వారం భద్రేశ్వర్, పూజారి పాండు, కృష్ణ, చంద్రశేఖర్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు వివేకానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల వివేక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు

సమావేశంలో రాజకీయ తీర్మానం....

జిల్లా బీజేపీ కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాజకీయ తీర్మానం చేసింది. రాష్ట్రంలోని ప్రతి శాఖ అవినీతిమయమైందని, అనేక ఆశలు, ఆశయాలతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంటే సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని టీఆర్ఎస్ ప్రభుత్వం నూరుపాళ్లు మేనిఫెస్టోను అమలు చేశామని ఉపన్యాసాలిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రులు, వారి బాధ్యతలను నిర్వీర్యం చేస్తూ పాలనపై కుటుంబ పెత్తనం పెరిగిపోయిందన్నారు. కేంద్రం రాష్ట్రానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుండగా, కేంద్ర ప్రభుత్వ పథకాల రూపురేఖలు మార్చి నిర్దేశిత కార్యక్రమాలను కేటాయించకుండా నిధులు దారి మళ్లించడం సొంత పథకాలుగా ప్రచారం చేసుకోవడం ఫెడరల్ స్ఫూర్తిని నీరుగార్చడమేనని, బీజేపీ కార్యకర్తలు దీన్ని సవాల్‌గా తీసుకుని కేంద్ర ప్రభుత్వ పథకాలను మరింత చురుకుగా వేగంగా ప్రజల్లో తీసుకెళ్లాలని జిల్లా కార్యవర్గం తీర్మానించింది.

కేజీబీవీలకు రూ.1.05కోట్లు



కేజీబీవీలో సీసీ కెమేరాల పనితీరును పరిశీలిస్తున్న కలెక్టర్ దివ్య

ధారూరు: జిల్లాలోని 17 కేజీబీవీలకు రూ.1.05 కోట్లు మంజూరయ్యాయని కలెక్టర్ దివ్యదేవరాజన్ తెలిపారు. కేజీబీవీలో సదుపాయల కల్పన కోసం ఈ నిధులను వినియోగిస్తామన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యాలయంలోని విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యాలయంలో కొత్తగా కంప్యూటర్లు, ఇన్వర్లటర్లు, నీటిశుద్ధి యంత్రం ఏర్పాటు చేయిస్తామని ఆమె తెలిపారు. ఎలక్షన్ కమిషన్ నిర్వహించే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత మీపై ఉందని ఆమె వివరించారు. 18 సంవత్సరాలు మిగిలిన వారు తప్పనిసరిగా ఓటు హక్కు పొందేలా అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాలు సాధించేందుకు ఈ ఏడాది విద్యాలయంలో కేరియర్ కౌన్సిలింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె చెప్పారు.

ఉత్తీర్ణత తక్కువ ఎందుకు ఉంది..

గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో కేజీబీవీ 29 శాతం విద్యార్థినీలే ఎందుకు పాసయ్యారని, అంత తక్కువ ఉత్తీర్ణత రావడానికి కారణం ఏమిటని కలెక్టర్ దివ్య విద్యార్థినీలను ప్రశ్నించారు. ప్రైవేటు పాఠశాలల కన్న కేజీబీవీలో అన్ని సదుపాయాలు కల్పించి విద్యాబోధన చేస్తున్నామని అయిన ఫలితాల్లో వెనుకబడడం ఎందుకని ఆమె ప్రశ్నించారు. ఈ సారి పదో తరగతిలో బాగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని పదో తరగతిలో ఫెయిల్ అయితే విద్య మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. పది రోజుల తరువాత డీఈవోతో కలిసి మళ్లీ వస్తానని ఆమె విద్యార్థులకు చెప్పారు. విద్యాలయంలో కలెక్టర్ ఎదుట మాధవి అనే విద్యార్థి పాడిన పాటకు కలెక్టర్ అభినందించారు. ఆగస్టు 15న కలెక్టరేట్‌లో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విద్యార్థి మాధవిని ఆహ్వానిస్తామని, జాతీయ పతక ఆవిష్కర వేడుకల్లో పాట పాడాలని ఆమె విద్యార్థితో అన్నారు. విద్యాలయంలో ఏర్పాటుచేసిన సీసీ కెమేరాలను ఆమె పరిశీలించారు. సీసీ కెమెరాలు మధ్య మధ్యలో రిలే ఆగిపోతుందని ఉపాధ్యాయునిలు కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ వెంట ఎంఈవో బాబుసింగ్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ ఫయాజ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి

మోమిన్‌పేట: కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని పాఠశాల సిబ్బందిని జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దార్ ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై భోజనం వడ్డింపు, విద్యాభ్యాసన ప్రక్రియ, విద్యబోధన, వంటి అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో విద్యాభ్యాసంపై దృష్టి సారించి ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. బాలికలకు మెనూ ప్రకారం భోజనం వడ్డించి తరగతి గదులు, పాఠశాలల చుట్టు పక్కల పరిస్థితులు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వంట గదిని పరిశీలించి వంట వస్తువులు, ఆహార పదార్థాల నిల్వలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్శనలో ఆయన వెంట తహసీల్దార్ షాయేదా బేగం, తదితరులు ఉన్నారు.

గుట్కాప్యాకెట్ల వాహనం పట్టివేత



పట్టుబడిన గుట్కాప్యాకెట్ల వ్యాన్

కొడంగల్: గుట్టు చప్పుడు కాకుండా గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్న వ్యాన్‌ను పోలీసులు పట్టుకున్నారు. గుట్కా ప్యాకెట్లు తరలి వెళ్తున్నాయనే సమాచారంతో శుక్రవారం రాత్రి స్థానిక ఎస్సైలు దాస్రు, సతీశ్ పోలీసు సిబ్బందితో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కర్నాటక రాష్ట్రం నుంచి టీఎస్ 07 యూసీ 1163 నెంబర్ గల వ్యాన్ కొడంగల్ మీదుగా షాద్‌నగర్‌కు వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ చౌరస్తాలో పట్టుబడింది. పోలీసులు వ్యాన్‌లో తనిఖీలు నిర్వహించగా 28,500 మిరాజ్, ఆర్‌ఆర్ గుట్కా ప్యాకెట్లను గుర్తించారు. దీంతో వ్యాన్‌ను స్వాధీనం చేసుకొని దాదాపు వాటి విలువను అంచనా వేయగా రూ.2లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తుంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వం గుట్కాపై నిషేధం విధించడంతో పలు మార్లు పోలీసు అధికారులు తనిఖీలను ముమ్మరం చేస్తూ విక్రయదారులపై కేసులను నమోదు చేసిన సంఘటనలు వెలుగు చూశాయి. ప్రస్తుతం కర్నాటక నుంచి కొడంగల్ మీదుగా షాద్‌నగర్‌కు రవాణా సాగిస్తున్న గుట్కా వ్యాపారాన్ని పసిగట్టిన పోలీసులు నిఘా ఉంచి అక్రమంగా తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు.



గుట్కా ప్యాకెట్లను చూయిస్తున్న పోలీసులు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



శిశుమందిర్ పాఠశాలలో వరలక్ష్మి వత్రం వేడుకలు

వికారాబాద్ అర్బన్ : వరలక్ష్మి వత్రాలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివరాంనగర్ సంతోషిమాత ఆలయం, మారుతినగర్‌లోని వైభవలక్ష్మి, రామ మందిరం, శిశు మందిరం పాఠశాలలో వరలక్ష్మి వత్రం వేడుకలు నిర్వహించారు. శిశు మందిరం పాఠశాలలో వరలక్ష్మి ́సందర్భంగా శిశు మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను శిశు మందిరాలు సంరక్షిస్తున్నాయన్నారు. శ్రావణ మాసం వరలక్ష్మి వత్రాల్లో భాగంగా పట్టణంలోని శిశుమందిర్‌పాఠశాలతో పాటు శివా వరలక్ష్మి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ.మన భారతదేశంలో ధర్మభూమి, కర్మభూమి, పుణ్యభూమి అని ఈ పాఠశాలలో మన సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు దేశ విశిష్టతను సంస్కారాలను కాపాడే విధంగా జరుతున్నారన్నారు. వరలక్ష్మి వ్రత విశిష్టతను తెలుపుతూ పూర్వం శివుడు పార్వతీ దేవితో ఆనందంగా ఉన్నపుడు పార్వతీ దేవి నాథా సర్వ సౌఖ్యాలు పొందడానికి ఏదైన వ్రతం ఉందా అని అడగగా శివుడు భూ లోకంలో స్త్రీలు మాత్రమే చేసుకొని పవిత్రమైన వరలక్ష్మి వ్రతం ఉందని చెప్పడంతో ఈ వ్రతం చేసుకున్న స్త్రీలకు వివాహంకాని వారికి వివాహం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిశుమందిరం పాఠశాలప్రధానోపాధ్యాయులు నర్సిములు రాములు, రాంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్చన, గౌడుగు శ్రీనివాస్, నర్సిములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మహిళలు

'ఛలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి'

వికారాబాద్ అర్బన్ : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేశం అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. నిరుద్యోగ బృతి కల్పించాలని, జాతీయ ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉచితంగా విద్య, వైద్య సౌకర్యం కల్పించి బాల కార్మిక నిర్మూలన ఏర్పాటు చేయాన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మహిపాల్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈ. రవికుమార్, కేవీపీఎస్ నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

బహుమతిగా రెండు పాడి గేదెలు

- సమైఖ్య పాలనలో రైతులు అప్పుల పాలయ్యారు
- లక్ష్మాపూర్‌ను లక్ష్మి తాండవించే గ్రామంగా అభివృద్ధి చేస్తా
- కేశవరం, లక్ష్మాపూర్‌లో నిర్వహించిన గ్రామసభల్లో సీఎం కేసీఆర్ వెల్లడి

శామీర్‌పేట/శామీర్‌పేట రూరల్: ప్రతి ఇంటి ఆవరణలో ఆరు మొక్కలను నాటి సంరక్షిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా రెండు పాడి గేదెలను బహుమతిగా పంపిణి చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఈ వరంతో లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం కేశవరంలోని సూపర్ సంగీత్ ఫంక్షన్‌హాల్లో సర్పంచ్ మంజులహరిమోహన్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ జరిగింది. తర్వాత సాయంత్రం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కూడా సర్పంచ్ కటికెల శ్యామల అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ రెండు గ్రామాల గ్రామసభలకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ విచ్చేసి ప్రసంగించారు. గ్రామాల్లోని రెవిన్యూ రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా ఇక భవిష్యత్తులో కూడా తప్పులు దొర్లకుండా భూయజమానుల పేర్లు రెండు సార్లు రాకుండా ప్రక్షాళన చేస్తున్నట్లు సీఎం చెప్పారు. రెవెన్యూ యంత్రాంగం ఇంటింటికీ తిరిగి రికార్డులను సరి చేయుటకై ఎలాంటి లంచాలు లేకుండా ప్రభుత్వం పకడ్బంది చర్యలను తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. సక్రమమైన రెవెన్యూ రికార్డుల ఆధారంగానే రైతులకు రెండు పంటలకుగాను ఎకరాకు 8 వేల చొప్పున పంపిణీ చేయనున్నట్లు సీఎం పునరుద్ఘాటించారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరాను అందించుటకు తగు చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. సమైఖ్య రాష్ట్రంలో సరైనా విద్యుత్ సరఫరా, సాగు నీరు లేక పంటలు పండక రైతులు అప్పుల పాలయ్యారని సీఎం విచారం వ్యక్తం వ్యక్తం చేశారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతులు వైభవంగా బతుకాలి, రైతులు బాగుపడాలన్నాదే ప్రభుత్వ ఆశయం అని సీఎం చెప్పారు. రైతులు సంఘటితం కావాలి. అందుకోసం ప్రభుత్వం వినూత్నంగా గ్రామ, మండలం, జిల్లా, రాష్ట రైతు సమాఖ్య కమిటీలను త్వరలో ఎర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కమిటీల ఎర్పాటు అనంతరం రైతుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.500 కోట్ల బడ్జెట్‌ను ఇస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ రైతు సమాఖ్య కమిటీల ద్వారా రైతులు ప్రపంచంలోనే గొప్పగా అభివృద్ధి చెందేలా తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం కేసీఆర్ అభివర్ణించారు. వచ్చే జూన్ నాటికి పాములపర్తి రిజర్వాయర్ నుంచి మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్‌పేట పెద్ద చెరువు, లక్ష్మాపూర్, ఇతర మండలాల గ్రామాల్లోని 374 చెరువులను గొదావరి జలాలతో నింపి ఈ ప్రంతాల్లో నిరంతరం రైతులు పంటలు పండించి సస్యశ్యామలం చేసేలా ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటుందని, మరో రెండు, మూడు నెలలు ఆలస్యమైన దీన్ని తమ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని గ్రామసభలో సీఎం వాగ్దానం చేశారు. సాగునీటిలో నా పొలం పారితే ఇక్కడ మీ పొలాలు కూడా పారాలన్నదే నా ధ్యేయం, లక్ష్యం అని అందుకోసమే 7 టీఎంసీలున్న పాములపర్తి ప్రాజెక్టను 15 టీఎంసీలకు పెంచినట్లు సీఎం వెల్లడించారు. భూమి కన్నతల్లి లాంటిది ఆ భూమిలో కష్టపడి పంటలను పండించుటకు రైతులు బతకాలి, బాగుపడాలన్నారు. నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ ప్రాంతంలోని రైతులను ఇక్కడి రైతులు ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిని సాధించాలని సీఎం కేసీఆర్ హితబోధ చేశారు. ఇప్పుడు గ్రామాలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులకు రేపే ప్రభుత్వం నుంచి జీవో ఆర్డర్స్‌ను తయారు చేయించి పంపిస్తానని, ఇక మీరు మీ ఎమ్మెల్యే, ఎంపీ, ఎంపీపీలతో ఆ అభివృద్ధి పనులను మొదలు పెట్టుకోవచ్చునని సీఎం ఆ సభల్లో ప్రజల హర్షద్వానాల మద్య ప్రకటించారు. మంజూరు చేసిన పనులను నాణ్యతగా నిర్మిస్తున్నారా లేదా అని పనులు ఏవిధంగా చేస్తున్నారని అప్పుడప్పుడు వచ్చి ఆకస్మిక తనిఖీలు చేసి పరిశీలిస్తానని సీఎం కేసీఆర్ వెల్లడించారు. పనుల కోసం అధికారులకు లంచాలు ఇచ్చే పరిస్థితి బందయిందని, ఎవ్వరు ఇవ్వకూడదని ఈ గ్రామసభల్లో సీఎం ప్రజల ముందు తెలిపారు. గ్రామాలను ప్రజలే బాగుచేయాలి ప్రజలే మెల్కొనాలి పిడికిలి బిగించి గ్రామ ప్రజలు సంఘటితమై గ్రామాన్ని గొప్పగా అభివృద్ధి దిశలో చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రజలు హరితహారం మొక్కలను నాటి పిల్లలను పెంచినట్లు సంరక్షించాలని సీఎం ఆ సభల్లో హితువు పలికారు. కేశవరంను హరిత గ్రామంగా తీర్చిదిద్దాలని సీఎం ఆ సభల్లో ప్రజలకు హితబోధ చేశారు.

8న మూడుచింతలపల్లికి వస్తా వరాలిస్తా

ఈ రెండు గ్రామాలు కేశవరం, లక్ష్మాపూర్ కాకుండా మూడుచింతలపల్లి గ్రామంలో కూడా 8న పర్యటిస్తానని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఆ గ్రామంలో ప్రజలతో గ్రామసభ పెట్టి గ్రామాభివృద్ధికై వరాలను ఇస్తానని సీఎం హామీ ఇచ్చారు. మూడుచింతలపల్లి తెలంగాణ సమరయోధుడు దివంగత వీరారెడ్డి పుట్టిన గ్రామమని ఈ రెండు గ్రామాల కంటే మూడుచింతలపల్లి గ్రామంపై తనకు ఎక్కువగా ప్రేమ ఉంటుందని సీఎం తన మనుసులో మాట చెప్పారు. మేడ్చల్ మండలంలో కూడా మరో తెలంగాణ యోధుడు వెంకట్‌రాంరెడ్డి ఉన్నాడని, ఈ ఇద్దరి యోధుల స్పూర్తితోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వారిని ఎప్పుడు మరువనని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు.



సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

కేశవరం గ్రామాభివృద్ధికి రూ.12 కోట్లు

కాగా కేశవరం గ్రామంలో జరిగిన గ్రామసభల్లో ప్రజలు అడిగిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. సభలో కేశవరం సర్పంచ్ మంజులతో పాటు ప్రజలు పలు గ్రామాబివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లు అడుగగా అవి ఎం సరిపోవు అని 'నేను మీకు మీరడిగిన దానికంటే ఎక్కువగా రూ.12 కోట్లు నిధులను మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. రూ.75 లక్షలతో మల్టిపర్పస్‌గా ఉపయోగపడే విధంగా పెద్ద హాలు రూ.35 లక్షలతో మహిళా సంఘం భవనం, ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ, ఆరోగ్య ఉపకేంద్ర భవనం, సీసీ రోడ్లు, డంపింగ్‌యార్డు, వైకుంట దామం, గ్రంథాలయం, లింక్ రోడ్లు, గ్రామపంచాయతీ నూతన భవనం, విద్యుత్ పోల్స్, గ్రామాభివృద్ధి పనులకై రూ.11 కోట్లు మొత్తం కలిపి 12 కోట్ల నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. రేపే జీవో ఆర్డర్ కాపీలను మీకు పంపిస్తానని మీరు రేపే ఈ అభివృద్ధి పనులను మొదలు పెట్టుకోవచ్చునని సీఎం కేసీఆర్ ఈ గ్రామసభల్లో ప్రజల ముందు హామీ ఇస్తు ప్రకటించారు.

లక్ష్మాపూర్‌కు రూ.15 కోట్లు

సీఎం కేసీఆర్ తొలిసారిగా లక్ష్మాపూర్ గ్రామసభకు విచ్చేసిన సందర్భంగా అతని ఫామ్‌హౌస్ ఈ గ్రామం మీదుగా వెళ్లే రూట్లో ఉన్నందున ప్రజలకు ఎంతో ఉత్సాహంగా వరాల జల్లు కురుపించారు. లక్ష్మాపూర్ గ్రామ ప్రజలు రూ.11 కోట్లు నిధులను అడుగగా ఇవేం సరిపోతాయి మీరు అడిగిన దానికంటే ఎక్కువగానే ఇస్తాను అంటూ రూ.15 కోట్లు నిధలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ. రేపే జీవో ఆర్డర్ కాపీలను పంపిణీ చేయాలని సభలో వేదికపై ఉన్న సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్‌ను సీఎం కేసీఆర్ ఆదేశించారు.

లక్ష్మాపూర్‌కు సర్వే నక్ష చేయిస్తా

ఎన్నో ఏళ్లుగా ఎదిరి చూస్తున్న లక్ష్మాపూర్ ప్రజల చిరకాల వాంచ సమస్య శుక్రవారం ఆ గ్రామానికి సీఎం కేసీఆర్ రాకతో నెరవేరింది. లక్ష్మాపూర్ గ్రామంలో భూములకు ఎన్నో ఏళ్లుగా సర్వే నక్ష లేక రైతుల కష్ట, నష్టాలు వర్ణణాతీతం తమ గ్రామానికి సర్వె నక్ష లేదని అది చేయించి సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ ప్రజలు సభలో సీఎంను కోరారు. దీంతో సీఎం వెంటనే స్పందిస్తూ లక్ష్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో వెంటనే భూముల సర్వె నక్ష పనులను మొదలు పెట్టి సమస్యను పరిష్కరించాలని సీఎం సంబందిత రాష్ట్ర స్థాయి అధికారులను ఆదేశించారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'



తాండూరు రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అప్పుడే కాలుష్యం నియంత్రించిన వారమవుతామని కరన్‌కోట్ ఎస్ఐ-2 రాజు అన్నారు. శుక్రవారం హరిత హారంలో భాగంగా మండల పరిధి లోని నారాయణపూర్ గ్రామంలో రామస్వామి గుట్ట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీశైలం, అంగన్‌వాడీ కార్యకర్త వెంకటమ్మ, కేశవరెడ్డి, కోటం వెంకట్‌రెడ్డి, యాదప్ప, నవీన్ ఉన్నారు.

సత్ఫలితాలనిస్తున్న ఏఆర్టీ టీం చర్యలు



రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న ఆటో (ఫైల్)

తాండూరు రూరల్: ప్రమాదాల నివారణకు సంయుక్త కార్యాచరణతో అధికార యంత్రాంగం ముందుకు వెళ్తుంది. ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు పోలీసులు గట్టి చర్యలు చేపట్టా రు. ఇతర శాఖ అధికారుల సమన్వయంతో ముం దుకెళుతున్నారు. అందుకు యాక్సిడెంటల్ రిజ్యూలే షన్ టీం(ఏఆర్టీ)ను ఉపయోగించుకుంటున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ప్రమాదం ఎందుకు జరిగింది, లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అన్న కోణంలో చర్యలు తీసుకుంటున్నారు. చిన్న, చిన్న సమస్యలున్నట్లయితే పోలీసులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటుంది. తాండూరు గ్రామీణ సర్కిల్ పరిధిలో మే లో రెండు ప్రమాదాల్లో నలుగురు మరణిం చారు. జూన్‌లో 5 ప్రమాదాలు జరు గగా, ఐదు మంది గాయపడ్డారు. జూలైలో రెండు ప్రమాదాలు జరు గగా, ముగ్గురు మరణించారు. ఇప్పటి వరకు తాండూరు సర్కిల్ పరిధిలోని బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరు మండలాల్లోని ఆయా పోలీసు స్టేషన్లలో 24 మంది గాయపడగా, 18 మంది మృతి చెందారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదం జరిగిన స్థలంలో ఏఆర్టీ టీం పరిశీలించి రోడ్డు బాగా లేనందుకు జరిగిందా? స్పీడ్ బ్రేకర్లు లేకపోవడమా, డ్రైవర్ నిర్లక్ష్యమా వంటి వాటిపై అధ్యయనం చేస్తారు. అధ్యయనం చేసిన నివేదిక ద్వారా అక్కడ ఏర్పాటు చేయాల్సిన వాటిపై సంయుక్తంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. తాండూరు మండలం కరన్‌కోట్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో ఏఆర్టీ టీం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితా లను ఇస్తున్నా యి. తాండూరు-చించొళి మార్గంలో అల్లాపూర్ వద్ద ముళ్ల పొదల వల్ల, స్పీడ్ బ్రేకర్లు లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. గౌతాపూర్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయించారు. రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం పేరిట పోలీసు శాఖ ఏఆర్టీ సేవలను చేప ట్టింది. ఏఆర్టీని సర్కిల్ లెవల్‌లో కో-ఆర్డినేషన్ చేసు కుంటూ నిర్వహిస్తున్నారు.

ప్రమాదాలు తగ్గాయి..



తాండూరు ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. గతేడాది తో పోలిస్తే ఈ ఏడాది 7నెలల్లో ప్రమాదాల సంఖ్య 60శాతం తగ్గిం ది. ఎప్పటికప్పుడు రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులతోపాటు లైసెన్సు లేకుండా వాహ నాలు నడిపేవారికి జరిమానాలు విధిస్తున్నాం. రాత్రి వేళల్లో కూడా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం. మద్యం సేవించి వాహనాలు నడిపితే వెంటనే కేసులు నమోదు చేస్తున్నాము.

- సైదిరెడ్డి, సీఐ, తాండూరు రూరల్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ రమేష్

బషీరాబాద్: మూడేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ పాల నలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, ప్రజా విశ్వాసం కోల్పోయిన టీఆర్ఎస్ ఓడిపోయి, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఎం.రమేష్ పేర్కొ న్నారు. మండలంలోని నీళ్లపల్లి, మర్పల్లి, పర్వతప ల్లి, నావల్గ, గిరిజన తండాల్లో మహారాజుల కుటుంబ ఐక్యత చివరి రోజు శుక్రవారం కొనసాగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెం బ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నందున ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజ లను కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల్లో అసంతృప్తి నెలకొ నడం చూస్తే టీఆర్ ఎస్‌కు గడ్డు రోజులు వచ్చినట్లు తెలిస్తోందన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డిపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీకి పట్టం కట్టేందుకు ఉత్సాహంగా ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.నారాయణరావు పార్టీ మండల అధ్యక్షుడు రోహిత్, నాయకులు విశ్వనాథ్‌గౌడ్, ఉత్తంచంద్, జనార్దన్‌రెడ్డి, ధారాసింగ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, ఎంపీటీసీ నరేష్‌చౌ హాన్, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రామునాయక్, నాయ కులు రాజరత్నం, గోపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, కృష్ణ, శివప్రసాద్, ధన్‌సింగ్, సాయిల్‌గౌడ్, పవన్ ఠాగూర్, వార్డు సభ్యులు బల్‌రామ్ పాల్గొన్నారు.



పర్వతపల్లిలో మాట్లాడుతున్న రమేష్

'విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి'



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్

బషీరాబాద్: మండల కేంద్రంలోని కేజీబీ వీని శుక్రవారం తహసీల్దార్ వెంకటయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు రిజిష్టర్‌తోపాటు పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. ఉపాధ్యా యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ రాజీవ్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

యాలాలలో..

యాలాల: మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయాన్ని తహసీల్దార్ మహేందర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం విద్యార్థులకు పెట్టే భోజ నాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్, బియ్యం, పప్పుల నిల్వలను పరిశీలించారు. విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపా ధ్యాయులకు సూచించారు.

తాండూరు మండలంలో..

తాండూరు రూరల్: కస్తూర్బ బాలికల విద్యాలయాన్ని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివా స్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. మండలం లోని కస్తూర్బ బాలికల విద్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు జరినా, అకౌంటెంట్ శ్రీదేవిలను అడిగి తెలు సుకున్నారు. విద్యార్థులు ఎంతమంది హాజర య్యారు, బియ్యం స్టాక్ ఎంత ఉంది అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత పూజలు

తాండూరు: పట్టణంలో వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు వాయినాన్ని అందజేశారు. 9 రకాల పిండి వంటలు, 9 రకాల పూలతో పూజలు నిర్వహించి, అమ్మవారికి ఇష్టమైన పాలతో పరమాన్నం చేసి నైవేద్యాన్ని సమర్పించారు.

యాలాలలో..

యాలాల: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శుక్ర వారం వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఇంట్లో లక్ష్మీదేవిని ప్రతిష్ఠించి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. రకరకాల పిండివంటలను నైవేద్యాలు సమర్పించారు.



వరలక్ష్మీదేవి పూజలు చేస్తున్న మహిళలు

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తాండూరు: సీపీఎం, ప్రజాస్వామిక శక్తులు మీడియాపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం తాండూరు టీమాస్ ఫోర్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రజా సమస్యలను నిత్యం ప్రభుత్వం దృష్టికి తెస్తూ పోరాటాలు చేస్తున్న సీపీఎంకు కాలం చెల్లిందనడం సరైంది కాదని ఫోరం నాయకులు పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ అధికారం లోకి రావడం కోసం వామపక్షాల పొత్తుకు తహతహలాడారని గుర్తు చేశా రు. కార్యక్రమంలో టీమాస్ ఫోరం నాయకులు కె.శ్రీనివాస్, బుగ్గప్ప, దీపక్, పి.శ్రీనివాస్, కూర యాదయ్య, ఆనంద్‌కుమార్, బసయ్య పాల్గొన్నారు.

'రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి'

బషీరాబాద్: అప్పుల బాధతోపాటు బ్యాంకు రుణం చెల్లించాలంటూ వచ్చిన నోటీసుతో దిక్కుతోచని దళిత రైతు ఆత్మహత్యకు పాల్పడినందున ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఎక్మాయిలో రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న రైతు పోషమోళ్ల శామప్ప(45) కుటుంబ సభ్యు లు డాక్టర్ సంపత్, శ్రీనివాసాచారి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారా మహిపాల్‌రెడ్డి కలిసి వెళ్లి పరామర్శించారు. రైతు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామన్నారు. అనంతరం రైతు శామప్ప భార్య శామమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

బషీరాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెట్టే వంట మనుషులకు ఈనెల 6న ఒక రోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు విద్యాధికారి నర్సింగ్‌రావు తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల(బాలికల)లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వంట చేసే మహిళలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

కరన్‌కోట్: పట్టణంలోని రాఘవేంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 8 నుంచి 10 వరకు ఆరాధనోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీఉత్త రాదిమఠము శాఖ వ్యవస్థాపకులు డి.సుధీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందటానికి పాత్రులు కాగలరని ఆయన కోరారు.

కరపత్రం ఆవిష్కరణ

కరన్‌కోట్: మహజన సమాజం, త్యాగాల జనసమాజం కరపత్రాన్ని జిల్లా కన్వీనర్ కూర యాదయ్య ఆధ్వ ర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ లక్షలాది మంది త్యాగా లతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైం దని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎ.చంద్రప్ప, సీపీఎం డివిజన్ కన్వీనర్ శ్రీనివాస్, బీసీ సంఘం ఉపాధ్యక్షులు బస్సయ్య, ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

రేపు వీరశైవ సమాజ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

కరన్‌కోట్ : ఈ నెల 6న నూతనంగా ఎన్నికైన వీరశైవ సమాజ కార్య వర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరుగుతుందని తాండూరు వీరశైవ సమాజం కార్యదర్శి నిర్ని చంద్రశేఖర్ తెలిపారు. పట్టణం వీరశైవకల్యాణ మంటపంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మహేందర్ రెడ్డి పాల్గొంటారని ఆయన చెప్పారు.

కేసీఆర్ వరాల జల్లు

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ మండలంలోని కేశవరం, లక్ష్మాపూర్‌లో మొదటిసారిగా గ్రామ సభలు జరిగాయి. శుక్రవారం నిర్వహించిన సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని ప్రజలు అడిగిన దానికంటే ఎక్కువగా అభివృద్ధి పనులకై సీఎం వరాల జల్లు కురిపించారు. ఇరు గ్రామాల్లో రూ.27కోట్ల అభివృద్ధి పనులకు హామీలిచ్చారు. ఒక్కరోజులోనే పనుల మంజూరు కోసం జీవోలు అందజేస్తామని ప్రజల హర్షద్వానాల మధ్య ప్రకటించారు.


జేసీ, కలెక్టర్‌తో చర్చిస్తున్న సీఎం


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


కామిడి వీరారెడ్డికి పూల మాలవేసి నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్


సభ ప్రాంగాణములో నేతల ముచ్చట్లు


వేదిక వద్ద జాగిలాలతో తనిఖీ చేస్తున్న సిబ్బంది


కేశవరం గ్రామసభలో సీఎంకు బొట్టుపెడుతున్న సర్పంచ్ మంజుల


సభకు హాజరైన ప్రజలు




లక్ష్మాపూర్‌లో సీఎం కేసీఆర్‌కు బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న యువతి


సీఎం కేసీఆర్‌కు సమస్యను విన్నవిస్తున్న సర్పంచ్


వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు


ఆరోగ్య శిబిరంలో వృద్ధురాలు


దోలు వాయిద్యాలతో సభకు వస్తున్న ప్రజలు


సీఎంకు విన్నవించడానికి వినతి పత్రంతో వేచివున్న వృద్ధుడు


సీఎం మొక్కను నాటే ప్రాంతాన్ని సిద్ధం చేస్తున్న సిబ్బంది


భోజనాలు చేస్తున్న కార్యకర్తలు


సీఎం కేసీఆర్‌ను కెమెరాలో బంధించడానికి ప్రయత్నిస్తున్న చిన్నారి

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటీ

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు

17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు


20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు

35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల ఆయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N


36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను

41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1

42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ
2) సి	8) సి	14) బి
3) బి	9) ఎ	15) సి
4) సి	10) బి	16) బి
5) ఎ	11) ఎ	17) ఎ
6) సి	12) బి	18) సి

19) ఎ	27) సి	35) బి
20) సి	28) ఎ	36) సి
21) బి	29) సి	37) బి
22) బి	30) ఎ	38) డి
23) డి	31) బి	39) సి
24) సి	32) బి	40) ఎ
25) బి	33) సి	41) బి
26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థొరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం




8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మోతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రథనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	



అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు


జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను

అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ....
2. ధుమరం ....
3. చాతిమం ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ....
2. FODO ....
3. RPEO ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.


జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణ వంశీ దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్‌టైనర్

SUPER HIT నేడే చూడండి



PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR INORBIT MALL 10.10,1.35,4.10,7.35,10.45
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR CENTRAL MALL 10.10,12.45,4.20,7.15,10.50
PVR FORUM MALL 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX GVK 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
BIG Cinemas AMEERPET 10.10,1.20,7.35,10.50
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis KUKATPALLY 10.00,4.20,7.20,10.40
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,4.20,7.40,10.40
Cinépolis ATTAPUR 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 10.40,1.40,4.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
MIRAJ CINEMAS 10.00,4.20,7.30,10.20
T ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN CINE SQUARE UPPAL - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
ASIAN LAXMIKALA CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - 10.30,4.30,7.40,10.40
ASIAN CINEMAS - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA MULTIPLEX - 10.30,4.25,7.20,10.30
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
BVK MULTIPLEX L.B.NAGAR ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN SHAH SHAHENSHAH - చింతల్ 11.15,6.30
ASIAN CINEMAS - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00,9.00
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00

శ్రీరామా 70 ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి 70 ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగా 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎ/సి - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి ఎ/సి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

వెంకటరామా - వరంగల్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం
తిరుమల - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
నటరాజ్ - ఆదిలాబాద్
సాగర్ ఎ/సి - మెదక్
విజయ - హన్మకొండ
లక్ష్మీ ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర - తొర్రూర్
నారాయణ డీలక్స్ - హసన్‌పర్తి
సూర్యా కళామందిర్ - నెక్కొండ
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సీతారామా - ఇల్లందు
వాసవి ఎ/సి - వైరా

శివం 70 ఎ/సి - సారపాక
శ్రీనివాస - గోదావరిఖని
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
లక్ష్మీ ఎ/సి - సిరిసిల్లా
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
లక్ష్మీ ఎ/సి - ఎల్లారెడ్డి

కృష్ణా ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
సాయిబాబా - షాద్‌నగర్
రాఘవేంద్ర - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి- నారాయణపేట్
రాఘవేంద్ర - దేవరకద్ర

పార్థసారథి - కల్వకుర్తి
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
మహేశ్వరి - నారాయణపేట్
వెంకటరమణ - మక్తాల్
వెంకటేశ్వర - వనపర్తి
నవరంగ్ - గద్వాల్
లక్ష్మీ 70 ఎ/సి - కోస్గి
రాఘవ - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట

ఓంకార్ - భువనగిరి
సాయికృష్ణ - కోదాడ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మీ - యాదగిరిగుట్ట
లక్ష్మీ 70 ఎ/సి - మాల్
తారా సినిమాస్ - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
మయూరి - మంచిర్యాల
తిరుమల కాంప్లెక్స్ - సిసిసి నస్పూర్

సితారా - సంగారెడ్డి
వెంకటేశ్వర - సిద్దిపేట
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
చంద్రా ఎ/సి - తాండూర్
సందీప్ - గంగావతి
శ్రీదేవి - నిజామాబాద్
తిరుమల ఎ/సి - నిర్మల్
వెంకటరమణ - నేరేడుచర్ల
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
బృందావన్ - ఆర్మూర్

శ్రీనివాస - భీంగల్
ఆనంద్ - భూపాల్‌పల్లి
లక్ష్మీ - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ - శంకరంపేట్
నటరాజ్ - హుజురాబాద్
సాయికృష్ణ - పరిగి
సంతోష్ - రామయంపేట్
శివరామకృష్ణ - వేములవాడ
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు 70 ఎ/సి - చర్ల


అన్నపూర్ణ - ముల్కానూర్
మహేశ్వరి- రాయకల్
నటరాజ్ ఎ/సి - పరకాల
శాంభవి - ఖాజీపేట్
సత్యనారాయణ - మద్దూరు
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
లక్ష్మీ ఎ/సి - ఖానాపూర్
లక్ష్మీ - ఏటూరినాగారం
రాంరాజ్ - నర్సంపేట్

అన్నపూర్ణ - చేల్పూర్
సాయిరాం - పోచంపల్లి
రాఘవేంద్రా - మక్తాల్
మోహన్ - కెసముద్రం
సినీమ్యాక్స్ - జహీరాబాద్
వెంకట్రామ - మహబూబాబాద్
హరిహర - జమ్మికుంట
భారతీయ - వర్ధన్నపేట

RK Media - 7799777904

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45
PVR INORBIT MALL ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ -1.00,4.05,7.35
PVR CENTRAL MALL సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR FROUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis CCPL MALKAJGIRI సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis ATTAPUR సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI SECUNDERABAD 10.50,1.50,7.45,10.30
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

MIRAJ CINEMAS మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX GVK జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX M.P. Mall 1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN CINEMAS 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెల్యాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మి శ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్



ఎండలకు వాడుముఖం పట్టిన కందిపంట (ఫైల్)

వర్షాకాలంలో ఎండలు

● తాండూరులో 34 డిగ్రీల ఉష్ణోగ్రత
● గతేడాది జూలైతో పోలిస్తే
ఈ ఏడాది జూలైలో 210 ఎంఎంల వర్షపాతం తక్కువే

తాండూరు : వర్షాకాలం సీజన్‌లో ఆరంభంలోనే వర్షాలు కురిసి రైతులను మురిపించాయి. అప్పటి నుంచి అడపాదడపా వర్షాలు కురిసి వాడిపోతున్న మొక్కలకు జీవం పోసింది. గత వారం రోజులుగా తీవ్ర ఎండ వేడిమితో వేసవిని తలపిస్తోంది. ఆగస్టు నెల వర్షాలపైనే రైతులు ఆశలు పెంచుకున్నారు. గతేడాది ఆగస్టు మాసంలో 116 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అయితే ఈ ఏడాది ఆగస్టులో వర్షాలు బాగుంటాయన్నది శాస్త్రవేత్తల అంచనా. గతేడాది జూలై మాసంలో కురిసిన వర్షాలు ఈ ఏడాది జూలై మాసంతో పోలిస్తే 210 మిల్లీ మీటర్ల వర్షపాతం తక్కువేనని చెప్పవచ్చు. గతేడాది జూలైలో 261 మిల్లీ మీటర్ల వర్షం కురవగా, ఈ ఏడాది 51 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. జూన్ మాసంతో పరిశీలిస్తే గతేడాది జూన్‌లో 296 మిల్లీ మీటర్లు, ఈ ఏడాది జూన్‌లో 280 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. 16 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు తేడా ఉంది. అయితే ఈ సారి సకాలంలో వర్షాలు కురవడం, రైతులు విత్తనాలు విత్తడం జరిగింది. వారం రోజులుగా 23 డిగ్రీల నుంచి 34 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగడంతో కంది, పత్తి మొక్కలు వాడుముఖం పట్టాయి. మూడు రోజులుగా తాండూరు మండలం, బషీరాబాద్ మండల పరిధిలో అడపాదడపా వర్షాలు కురుస్తున్నప్పటికీ ఈ వర్షం పంటలకు సరిపోయే విధంగా లేదని రైతులు పేర్కొంటున్నారు.

వర్షాలు లేక పంటలు ఎండుముఖం



వర్షాలు లేని కారణంగా మొక్కలు ఎండుముఖం పడుతున్నాయి. ఈ నెల మొదటి వారంలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అడపా దడపా కురిసిన వర్షాల వల్ల మొక్కలకు జీవం పోసింది. మొక్కలు ఎండుముఖం పట్టకుండా యూరియా చల్లుకోవాలి. ఉష్ణోగ్రతలు క్రమేణా పెరుగుతున్నాయి. ఆగస్టులో వర్షాలు కురిస్తేనే మొక్కలకు జీవనాధారం.

-డాక్టర్ సుధారాణి, సీనియర్ శాస్త్రవేత్త,
వ్యవసాయ పరిశోధన కేంద్రం హెడ్, తాండూరు

'రాజీవ్ స్వగృహ' అమ్మకానికి రెడీ

● 10న వెబ్‌సైట్, ఆ వెంటనే బుకింగ్ ప్రారంభం ●ఆప్షన్‌కు రూ. 10 వేలు
● బుకింగ్ చేసుకున్న 15 రోజుల్లోగా ఫ్లాటు విలువలో 25 శాతం కట్టాలి

హైదరాబాద్, ఆగస్టు 4(ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల అమ్మకానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ఈ నెల 10న సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మొదటి దశలో భాగంగా బండ్లగూడ, పోచారంలోని ఫ్లాట్లను విక్రయించనున్నారు. బండ్లగూడలో 2,245 ఫ్లాట్లు, పోచారంలో 1,474 ఫ్లాట్లు ప్రస్తుతానికి అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. బండ్లగూడలోని ఫ్లాట్లను... నిర్మాణం పూర్తిగా పూర్తైన వాటికి చదరపుటడుగుకు రూ. 1,900 చొప్పున, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1,700 చొప్పున, నాచారంలోని ఫ్లాట్లను చదరపుటడుగుకు రూ.1,700, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1,500 చొప్పున విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం విదితమే. ఫ్లాట్లను బుక్ చేసుకునే ఉద్యోగులు ముందుగా రూ. 10 వేలు చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత ఆ ఫ్లాటు విలువలో 25 శాతాన్ని 15 రోజుల్లోగా, 50 శాతాన్ని నెల రోజుల్లోగా, మిగిలిన 25 శాతాన్ని రిజిస్ట్రేషన్ సమయంలోనూ ఉద్యోగులు చెల్లించాల్సి ఉంటుంది. వాహన పార్కింగ్ స్థలం కోసం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. '010' పద్దు ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు మాత్రం రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు అవకాశం లేదు. కాగా వార్షికాదాయం రూ. 6 లక్షల లోపు ఉన్న ఉద్యోగులు... 600 చదరపుటడుగల ఫ్లాట్లను కొనుగోలు చేయదలచుకున్నపక్షంలో వారికి వడ్డీ లేని రుణం అందుతుంది.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

పక్కా ప్రణాళికతో పల్లెల అభివృద్ధి

- కేశవరం, లక్ష్మాపూర్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలి
- మేడ్చల్ నియోజకవర్గానికి 75వేల ఎకరాలకు గోదావరి జలాలు
- జూన్‌లోగా 374 చెరువుల్లో నింపుతాం
- గ్రామసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్



గ్రామసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు



మొక్క నాటుతున్న సీఎం కేసీఆర్

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు మీ వద్దకు వచ్చానని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు వెల్లడించారు. శుక్రవారం జిల్లాలోని శామీర్‌పేట్ మండలంలోని కేశవరం, లక్ష్మాపూర్‌లో గ్రామసభలను నిర్వహించారు. ఈ సమావేశాలకు అధికారులు హాజరయ్యారు. గ్రామాల్లోని సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణం, వైకుంఠధామం, స్మృతివనాలు, డంపింగ్‌యార్డులు, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, మార్కెట్‌యార్డులు, దోబిఘాట్‌లు, హరితహారం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, తదితర అంశాలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజాప్రతినిధులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు మీ ముందుకువచ్చానని, పల్లెల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా సంఘటితం కావాలని సూచించారు. గ్రామాల్లో గొడవలు, ఈర్ష్యలు లేకుండా రూపుమాపేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధి జరగాలని సూచించారు. ఎన్నికలప్పుడే పార్టీల పంచాయతీ ఉండాలని, ఆ తర్వాత గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. గ్రామాలు పక్కా ప్రణాళికతో అభివృద్ధి బాట పట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాగు, తాగనీరు వంటి ప్రధాన పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించాలని జిల్లా యంత్రాంగానికి ముఖ్యమంత్రి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడ్చల్ నియోజకవర్గంలోని 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని, ఈ ప్రాజెక్టు ద్వారా మేడ్చల్ నియోజవర్గంలోని మేడ్చల్, శామీర్‌పేట్, కీసర, ఘట్‌కేసర్ మండలాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. జూన్ నాటికి గోదావరి జలాలలో 374చెరువులను నింపనున్నట్టు తెలిపారు. మేడ్చల్‌కు శివన్నగూడెం ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని, కొండపోచమ్మసాగర్ జలాశయం ద్వారా మేడ్చల్ నియోజకవర్గంలోని 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రధానంగా శ్మశానవాటికలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామంలో 20గుటల స్థలంలో సామూహిక శ్మసనవాటికను (వైకుంఠధామం) ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇందుకోసం రూ.50 లక్షలను కేటాయిస్తున్నామని, స్త్రీలు, పురుషులకు స్నానాల గదులు, పరిశుభ్రత గదులను నిర్మించనున్నారని వెల్లడించారు. గ్రామాల్లో ఒకేవద్దకు వచ్చి అందరూ సమావేశమయ్యేందుకు ప్రత్యేకంగా వేదిక మందిరాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూ.30లక్షలతో ఈ వేదిక మందిరాలను నిర్మిస్తామని వెల్లడించారు. గ్రామాల్లో ఒకరోజు విద్యుత్ దినోత్సవాన్ని నిర్వహించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, అందరూ కలిసి గ్రామాల్లో నేలకొరిగిన స్థంభాలను, వేలాడుతున్న వైర్లను పరిశీలించి, సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం అవసరమైన నిధులు విద్యుత్‌శాఖ వద్ద ఉన్నాయని తెలిపారు. లోవోల్టేజీ సమస్యలు రాకుండా ఉండేందుకు గ్రామాల్లో అదనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలియాబాద్ నుంచి గణేష్‌పల్లి వరకు అటవీశాఖ, రోడ్డు భవనాల శాఖ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా పెద్దఎత్తున చెట్లను నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేశవరం, లక్ష్మాపూర్ గ్రామాలు రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేందుకు అందరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఇరు గ్రామాలకు ముఖ్యమంత్రి రూ.27కోట్ల నిధులు మంజూరు చేశారు. వీటిని ఆరునెలల్లోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

మొక్కలు పెంచుతామని మాట ఇవ్వండి..

'గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం... అభివృద్ధి పనులకు అడిగినన్ని నిధులు మంజూరు చేస్తున్నాం. అయితే మీరంతా నాకో మాటివ్వాలి' అని ముఖ్యమంత్రి సభలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారంలో భాగంగా ఇంటికి ఆరు మొక్కలను పెంచుతామని మాట ఇచ్చి, సంరక్షించాలని కోరారు. చెట్లు లేకపోవడంతోనే వర్షాలు రావడంలేదని, ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాకు మాట ఇచ్చారు కాబట్టి జాగ్రత్త... నేడు మొండివాన్ని, నాతో డేంజర్. మాట తప్పితే మీ ఇంటికొచ్చే మూడు రోజులు ఉంటాను. సంవత్సరం వరకు దాచుకున్న బియ్యం అయిపోతాయి. ఎందుకంటే నా వెంటనే అధికారులు, పోలీసులంతా వస్తారు. మొక్కలు నాటి మాట నిలబెట్టుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి హరితహారం కార్యక్రమంపై ఇరు గ్రామాల్లోనూ ప్రజలకు అవగాహన కల్పించారు. భావితరాలకు చెట్ల ఉపయోగంపై వివరించారు. కుటుంబసభ్యులను ఎలాగైతే చూసుకుంటామో చెట్లను అదేవిధంగా సాకాలని సూచించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి, మేడ్చల్, కూకట్‌పల్లి ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కృష్ణారావు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఇన్‌చార్జి కలెక్టర్ రఘునందన్‌రావు, జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుభాష్‌రెడ్డి, ఉన్నతాధికారులు స్మితాసబర్వాల్, నీతూ ప్రసాద్, ప్రియాంక వర్గీస్, కరుణ, జిల్లా అధికారులు, మండలాల అధికారులు, శామీర్‌పేట్ ఎంపీపీ చంద్రశేఖర్, జట్పీడీసీ బాలేష్, సర్పంచులు మంజులారెడ్డి, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో రాఖీ పండుగ

- జిల్లాకు రూ.25 వేలు విడుదల చేసిన ప్రభుత్వం
- ఆడపిల్లలపైన సోదర భావం పెంపొందించే ప్రయత్నం
- 7న బాలల హక్కుల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ



వికారాబాద్ అర్బన్ : సోదరుడు అంటేనే సోదరికి రక్షణ కవచం.. కొండంత ధైర్యం... ఎంతో ఆత్మవిశ్వాసం.. ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే సోదరిని తల్లితో సమానంగా చూస్తుంటాం. అయితే ప్రస్తుత సమాజంలో ఆడపడుచులకు రక్షణ అంతంత మాత్రంగానే ఉంది. ప్రతిరోజూ ఎక్కడోచోట మహిళపైన అత్యాచారయత్నం, వేధింపుల సంఘటనలు పరిపాటిగా మారింది. దీనికితోడు భ్రూణహత్యలు, లింగ వివక్షత కనబరిచే సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకువచ్చేందుకు ప్రభుత్వాలు ఆడ పిల్లల రక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల రక్షణ కోసం అనేక చర్యలు తీసు కుంటున్నా... పూర్తిస్థాయిలో రక్షణ కల్పించలేకపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో కొంతలో కొంతైనా మార్పు తీసుకువచ్చేందుకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈనెల 7వ తేదీన రక్షా బంధన్ పర్వదినం రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో రాఖీ పండుగ నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. చిన్నారుల చేత చిన్నాపెద్దా తేడా లేకుండా పురుషులందరికీ రాఖీలు కట్టించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం జిల్లాకు రూ.25 వేలు విడుదల చేసింది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తొలిసారిగా..

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్నారులతో రాఖీలు కట్టించేందుకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రాఖీలు తయారుచేయించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వికారాబాద్, పరిగి, మర్పల్లి, తాండూరు, కొడంగల్ ప్రాజెక్టులు ఉండగా, వాటి పరిధిలో 1107 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల్లో సుమారు 14,500 మంది ఆరేళ్లలోపు బాలబాలికలు ఉన్నారు. వీరందరితో రాఖీ పండుగ రోజు రాఖీలు కట్టించనున్నారు.

వినూత్న ఆలోచనకు శ్రీకారం..

ఆడపిల్లలపై సోదరభావం పెంపొందించాలనే వినూత్న ఆలోచనకు సంక్షేమశాఖ శ్రీకారం చుట్టింది. ఆడపిల్లలపై సమాజంలో పెరుగుతున్న వివక్షను తగ్గించి వారికి సోదర ప్రేమను పంచాలన్న ఉన్నతాశయంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. రాఖీ పండగ రోజు జిల్లా సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా అధికారులను మొదలుకుని అన్ని వర్గాల వారికి చిన్నారులతో రాఖీలు కట్టించనున్నారు.



సోదర భావం పెంపొందించడమే లక్ష్యం..

ఆడపిల్లల పట్ల పురుషుల్లో సోదర భావం పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో రాఖీ పండగ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నాయి. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, బాలల సదనంలో కార్యక్రమం చేపడతాం.

- జ్యోత్స్న, జిల్లా సంక్షేమాధికారి, వికారాబాద్

టెట్ ఫలితాల విడుదల

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్షా (టీఎస్ టెట్-2017) ఫలితాలు శుక్రవారం ప్రకటించారు. గతంతో పోల్చుకుంటే ఈసారి తక్కువ ఉత్తీర్ణతా శాతం నమోదయ్యాయి.

పేపర్-1 పరీక్షలో వికారాబాద్ జిల్లా 51.98శాతం ఉత్తీర్ణత నమోదు చేసుకోగా, రంగారెడ్డి జిల్లా 48.40 శాతం, మేడ్చల్ జిల్లా 49.19 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకున్నాయి. అదే పేపర్-2 పరీక్షలో వికారాబాద్ జిల్లా 18.28 శాతం, రంగారెడ్డి జిల్లా 17.19 శాతం, మేడ్చల్ జిల్లా 19.51 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకున్నాయి.

పేపర్-1 పరీక్షకు వికారాబాద్ జిల్లాలో 3238 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 1683 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డి జిల్లాలో 14,910 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 7216 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. మేడ్చల్ జిల్లాలో 5216 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 2566 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు.

పేపర్-2 పరీక్షకు వికారాబాద్ జిల్లాలో 4,294 మంది అభ్యర్థులకు 785 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 1,507 మంది అభ్యర్థులకు 295 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులు కాగా, సోషల్ స్టడీస్‌లో 2,787 మంది అభ్యర్థులకు 490 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు.

రంగారెడ్డి జిల్లాలో 37,693 మంది అభ్యర్థులకు 6,480 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 18,105 మంది అభ్యర్థులకు 2,943 మంది ఉత్తీర్ణులు కాగా, సోషల్ స్టడీస్ విభాగంలో 19,588 మంది అభ్యర్థులకు 3537 మంది ఉత్తీర్ణులయ్యారు.

మేడ్చల్ జిల్లాలో 19,286 మంది అభ్యర్థులకు 3,495 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 9,884 మంది అభ్యర్థులకు 1575 మంది ఉత్తీర్ణులు కాగా, సోషల్ స్టడీస్ విభాగంలో 9,402 మంది అభ్యర్థులకు 1920 మంది ఉత్తీర్ణులయ్యారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 5వ తేదీన టెట్ ఫలితాలు విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ఒకరోజు ముందుగా 4వ తేదీన విడుదల చేశారు.

గట్టెక్కాం..

ఇదిలా ఉంటే, టెట్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు హమ్మయ్యా అంటూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు. టెట్‌లో అర్హత సాధించినవారే టీపీఎస్సీ నిర్వహించబోయే ఉపాధ్యాయ నియామక పరీక్షకు హాజరుకావడానికి అవకాశం ఉంటుంది. టెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినవారు ఇక ఉపాధ్యాయ నియామక పరీక్ష కోసం సన్నద్ధమవుతున్నారు.